పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 199 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు (ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 26 మార్చి 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 199 PAGES : 12 EDITOR : G. A. RAO (ANAND GANTYADA) PUBLISHED : VISAKHAPATNAM WED 26 MARCH 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

ప్రజలే ఫస్ట్... ఇదే మన విధానం

జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- జిల్లా కలెక్టర్లతో సీఎం చంద్రబాబు రెండ్రోజుల సమావేశాలు
- తొలి రోజు సమావేశం
- చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్లకు కర్తవ్య బోధ
- కలెక్టర్ల పనితీరు ప్రజలపై శాశ్వత ప్రభావం చూపుతుందని వెల్లడి
- కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తామని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్: రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, గత తొమ్మిది నెలలుగా రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచిందని, ఆ నష్టాన్ని అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో జరిగిన తొలిరోజు కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ప్రజల కోసం, జిల్లాల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఒక ప్రణాళికను రూపొందించుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ల పనితీరు ప్రజలపై శాశ్వతమైన ప్రభావం చూపుతుందని, వారి పనితీరును నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. ప్రజా సంక్షేమం, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. సంక్షేమ పథకాలను ప్రజలకు గౌరవంగా అందించాలని, ప్రతి అధికారి 'ప్రజలే ఫస్ట్' అనే విధానంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న 22 రకాల సేవలకు సంబంధించి ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నామని, ఈ ప్రభుత్వం తమ కోసమే పనిచేస్తోందనే నమ్మకం ప్రజల్లో కలిగించాలని అన్నారు.రాష్ట్ర అభివృద్ధికి విజన్ 2047 ఒక దిక్సూచిలాంటిదని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయం వరకు ప్రణాళికలు ఉండాలని, జిల్లాలో కలెక్టర్ విజన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. రాష్ట్రంలో రూ.55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయని, వాటిని రెండేళ్లలో పూర్తి చేయాలని, పర్యావరణ అనుమతుల కోసం కలెక్టర్లు చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆమోదం పొందేలా పాలన ఉండాలని, గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం కారణంగా ప్రజల్లో అసహనం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

వివరాలు 2లో..

దేనికైనా సిద్ధంగా ఉన్నా

- కాకాణిపై క్వార్ట్జ్ అక్రమ రవాణా కేసు
- హామీలు అమలు చేయాలని అడిగితే కేసులు పెడుతున్నారన్న కాకాణి
- కేసులకు భయపడే ప్రసక్తే లేదని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:తాటిపర్తిలో క్వార్ట్జ్ అక్రమ రవాణా అభియోగాల నేపథ్యంలో వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఇప్పటి వరకు తనపై ఆరు కేసులు నమోదయ్యాయని, నిన్న మరో కేసు పెట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే తన గళాన్ని వినిపిస్తున్నానని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన

వివరాలు 2లో..

పదవులు రాకుంటే అసంతృప్తి సహజమే

- తానూ అసంతృప్తితోనే ఉన్నానన్న జీవన్ రెడ్డి
- మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానం పచ్చజెండా
- ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డి వ్యాఖ్యలకు ప్రాధాన్యత

వివరాలు 2లో..

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి అనర్హుల నుంచి రూ. 416 కోట్లు రికవరీ

- అనర్హుల ఏరివేతకు సంబంధించి చర్యలు చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం
- ఆధార్, ఆదాయపుపన్ను, ఆర్థిక మంత్రిత్వ శాఖల సమాచారంతో అనర్హుల ఏరివేత కార్యక్రమం
- ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల నుంచి రికవరీ

వివరాలు 2లో..

టీడీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలు

పెట్రో ధరలపై భగ్గుమన్న షర్మిల

- పొరుగు రాష్ట్రాల్లో కంటే ఏపీలో పెట్రో ధరలు ఎక్కువగా ఉన్నాయన్న షర్మిల
- గతంలో 17 రూపాయలు తగ్గించాలని చంద్రబాబు డిమాండ్ చేశారని వెల్లడి
- ఇప్పుడు అధికారంలో ఉన్నందున మాట నిలబెట్టుకోవాలని షర్మిల డిమాండ్

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పెట్రోల్, డీజిల్ మీద పన్నులు తగ్గింపుపై

వివరాలు 2లో..

పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవానికి నన్ను పిలవలేదు

- ఇటీవల పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు
- అరకు ఎంపీనైన తనను పిలవలేదంటూ తనూజా రాణి ఆగ్రహం
- ఇది తనను అవమానించడమేనని వెల్లడి
- లోక్ సభ స్పీకర్ కు ఫిర్యాదు చేస్తామని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:ఇటీవల పార్లమెంటు ప్రాంగణం లో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయడం తెలిసిందే. కూటమి ఎంపీల విజ్ఞప్తితో అరకు ఆర్గానిక్ కాఫీ స్టాల్ ఏర్పాటుకు లోక్ సభ స్పీకర్ అనుమతి ఇచ్చారు. కొన్నిరోజుల కిందటే ఈ కాఫీ స్టాల్ ప్రారంభమైంది.అయితే, పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవం

వివరాలు 2లో..

ముద్దాయికి పోలీసులతో సెల్యూట్ కొట్టిస్తారా?

జగన్ వ్యాఖ్యలపై వర్ల రామయ్య ఫైర్

- వివేకా హత్య కేసు నిందితుడు సునీల్ యాదవ్ ఫిర్యాదు
- పవన్ కుమార్ అనే వైసీపీ మద్దతుదారుడ్ని విచారించిన పోలీసులు
- విచారణలో పోలీసులు తనను కొట్టారని జగన్ కు చెప్పుకున్న పవన్
- అదే డీఎస్పీ, అదే సీఐతో నీకు సెల్యూట్ కొట్టిస్తాన్న జగన్
- జగన్ వ్యాఖ్యలను తప్పుబట్టిన వర్ల రామయ్య

పెన్ పవర్ డెస్క్:వివేకా హత్య కేసులో నిందితుడు సునీల్ యాదవ్ ఫిర్యాదు మేరకు వైసీపీ మద్దతుదారుడు పవన్ కుమార్ ను పోలీసులు విచారించిన సంగతి తెలిసిందే. అయితే, విచారణ సమయంలో పోలీసులు తనను కొట్టారని పవన్ కుమార్... వైసీపీ అధినేత

వివరాలు 2లో..

హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్ లు...

హైడ్రా, జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం

- సంయుక్తంగా రెండు కమిటీలు వేయాలని హైడ్రా, జీహెచ్ఎంసీ నిర్ణయం
- అగ్నిమాపక శాఖతో కలిసి అగ్ని ప్రమాదాలపై ఒక కమిటీని వేయాలని నిర్ణయం
- వరద ముంపు నివారణతో పాటు ట్రాఫిక్ సమస్యలపై మరో కమిటీ వేయాలని నిర్ణయం

పెన్ పవర్ డెస్క్: హైడ్రా, జీహెచ్ఎంసీ సంయుక్తంగా హైదరాబాద్ నగరంలో రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. నగరంలో వరుసగా జరుగుతున్న అగ్ని ప్రమాదాలు, వర్షాకాలంలో ఎదురయ్యే వరద ముంపు నివారణకు

వివరాలు 2లో..

ప్రసాదంపై జీఎస్టీ మినహాయింపు

ప్రకటించిన నిర్మలా సీతారామన్

- రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆర్థిక బిల్లు 2025పై చర్చ
- ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు జీఎస్టీ వర్తించబోదని వెల్లడి
- ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ/డిజిటల్ పన్నును రద్దు చేయనున్నట్లు వెల్లడి

వివరాలు 2లో..

నితీశ్ మానసిక ఆరోగ్యంపై మెడికల్ బులెటిన్ విడుదల చేయాలి

- నితీశ్ కుమార్ తన కేబినెట్ మిత్రుల పేర్లను మరిచిపోతున్నారన్న పీకే
- రాష్ట్రంలో ఏం జరుగుతుందనేది ఆయనకు తెలియదని అర్థమైందన్న పీకే
- నితీశ్ ఆరోగ్యంపై బులెటిన్ విడుదల చేస్తే వాస్తవాలు తెలుస్తాయని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన కేబినెట్ మిత్రుల పేర్లను మరిచిపోతున్నారని, పర్యటనలు చేస్తున్నప్పుడు ఆయన ఏ జిల్లాలో ఉన్నారో కూడా గుర్తుంచుకోవడం లేదని జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ అన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వెల్లడించాలని డిమాండ్ చేశారు.ఙబహిరంగ కార్యక్రమాలు, పత్రికా సమావేశాల్లో ముఖ్యమంత్రిని మాట్లాడనీయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

వివరాలు 2లో..

చంద్రబాబు, పవన్ కల్యాణ్ కాంబినేషన్ బాగుంది

- ఎన్డీయే ప్రభుత్వం ప్రజలు మెచ్చే పాలన అందిస్తోందన్న నటుడు
- నటుడిగా, రాజకీయ నాయకుడిగా బ్యాలెన్స్ గా పవన్ పనిచేస్తున్నారని కితాబు
- తిరుమలలో ఎన్నో మార్పులను గమనించానన్న సుమన్

వివరాలు 2లో..

జగన్ అపర గోబెల్స్ లా మాట్లాడుతున్నారు

- జగన్ పై గోరంట్ల విమర్శలు
- మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తామంటున్నారని వెల్లడి
- జగన్ వచ్చేది రాజమండ్రి సెంట్రల్ జైలుకేనని ఎద్దేవా

వివరాలు 2లో..

ఆస్తి పన్ను బకాయి ఉన్న వారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్

- వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ ప్రకటించిన మున్సిపల్ శాఖ
- ప్రజల నుంచి వినతులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటన
- కోట్లాది రూపాయల బకాయిలు వసూలు అవుతాయని భావిస్తున్న ప్రభుత్వం

వివరాలు 2లో..

ఎడిటర్ వ్యూ

పదేళ్లలో ఇండియా జీడీపీ డబుల్

భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో ఈజ25లో భారతదేశ జీడీపీ వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. 2015లో 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 4.3 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేయడం జరిగింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన డేటాలో ఈ సమాచారం ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడం వల్ల, భారతదేశ జీడీపీ 2025లో జపాన్, 2027లో జర్మనీ కంటే ముందు వరుసలో నిలవనుంది. ఐఎంఎఫ్ డేటా ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఇది విధాన సంస్కరణలు, బలమైన ఆర్థిక వృద్ధి కారణంగా పేర్కొంది. 10 సంవత్సరాలలో భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిని రెట్టింపు చేసి 105 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఐఎంఎఫ్ డేటా తెలిపింది. 2015లో 2.1 ట్రిలియన్ డాటర్ల నుండి 2025లో 4.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. గతంలో పోల్చితే, అదే కాలంలో అమెరికా 66 శాతం, చైనా జీడీపీ 44 శాతం పెరిగాయి. దీంతో, భారతదేశం ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ (30.3 ట్రిలియన్ డాలర్లు), చైనా (19.5 ట్రిలియన్ డాలర్లు), జర్మనీ (4.9 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.4 ట్రిలియన్ డాలర్లు) తర్వాత ప్రపంచంలో పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. ఐఎంఎఫ్ డేటా ప్రకారం, గత దశాబ్దంలో జపాన్ జీడీపీ సున్నాగా పెరగడంతో, భారతదేశం త్వరలో జపాన్‌ను అధిగమించనుంది. గత దశాబ్దంలో యునైటెడ్ కింగ్‌డమ్ జీడీపీ 28 శాతం వృద్ధి చెందగా, ఫ్రాన్స్ జీడీపీలో 38 శాతం వృద్ధిని సాధించింది. 2015లో 2.4 ట్రిలియన్ డాలర్ల నుండి 2025 నాటికి 3.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. 50 శాతం కంటే ఎక్కువ జీడీపీ వృద్ధిని సాధించిన ఇతర అగ్ర ఆర్థిక వ్యవస్థలు రష్యా (57 శాతం), ఆస్ట్రేలియా (58 శాతం), స్పెయిన్ (50 శాతం)గా ఉన్నాయి. భారతదేశ జీడీపీ వృద్ధిని అపూర్వమైన రేటుతో చూపిస్తున్న డేటాను బిజెపి మంత్రి అమిత్ మాల్వియా తన అధికారిక చీ పోస్ట్ ద్వారా పంచుకున్నారు. ఈ వృద్ధి వేగం భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక సూపర్ పవర్‌గా నిలబెట్టింది. 2025 నాటికి జపాన్‌ను, 2027 నాటికి జర్మనీని అధిగమిస్తుందని బీజేపీ నాయకుడు అమిత్ మాల్వియా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో షేర్ చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ అసాధారణ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, ఆయన ప్రభుత్వ అవిశ్రాంత కృషికి నిదర్శనమని మాల్వియా పేర్కొన్నారు. చురుకైన ఆర్థిక విధానాలు, సాహసోపేతమైన నిర్మాణాత్మక సంస్కరణలు, వ్యాపారాన్ని సులభతరం చేయడంపై అవిశ్రాంత దృష్టి ద్వారా, మోదీ ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మార్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మునుపటి ఏ ప్రభుత్వం సాధించని విజయం ఇది అని అమిత్ మాలవ్య అన్నారు. మార్చి నెల ప్రారంభంలో, భారతదేశం వివేకవంతమైన విధానాలను ప్రశంసిస్తూ, ఐఎంఎఫ్ కార్యనిర్వాహక బోర్డు, దేశం బలమైన ఆర్థిక పనితీరు 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారడానికి కీలకమైన సంస్కరణలను స్వీకరించడంలో సహాయపడుతుందని పేర్కొంది. అధిక-నాణ్యత ఉద్యోగాలను సృష్టించడానికి, దేశంలో పెట్టుబడులను ఆకర్షించడానికి నిర్మాణాత్మక సంస్కరణలు చాలా కీలకమని ఐఎంఎఫ్ కార్యనిర్వాహక బోర్డు పేర్కొంది. దేశ జీడీపీలో ప్రైవేట్ వినియోగం వాటా పెరిగినందున దేశ ఆర్థిక వృద్ధి మరింత సమతుల్యంగా మారుతోందని ఇటీవల విడుదలైన క్రిసిల్ నివేదిక వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో ముందస్తు అంచనాలో 10 బేసిస్ పాయింట్లు స్వల్పంగా సవరించి 6.5 శాతానికి చేర్చడం జరిగింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన వాస్తవ వృద్ధి కరోనా మహమ్మారికి ముందు దశాబ్దంలో వచ్చిన సగటు 6.6 శాతానికి చేరువైంది. సవరించిన వృద్ధి గణాంకాలపై క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ ధర్మకీర్తి జోషి మాట్లాడుతూ.. గత ఏడాది వృద్ధిలో 100 బేసిస్ పాయింట్లు పెంచి 9.2 శాతానికి సవరించిన తర్వాత ఈ పెరుగుదల సాధ్యమైందని అన్నారు. సాధారణ రుతుపవనాలు, తక్కువ ఆహార ద్రవ్యోల్బణం, ప్రస్తుత ద్రవ్య చక్రంలో 75-100 బేసిస్ పాయింట్ల రేటు కోతలు వంటి అంశాల కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి సాధించే అవకాశం ఉందని అంచనా వేశారు. దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. కొనసాగుతున్న సుంకాల యుద్ధాలు, చైనా డంపింగ్ భయం కారణంగా కార్పొరేట్ రంగం పెట్టుబడులపై అంతగా ఆసక్తి చూపడం లేదు. టారిఫ్‌ల వల్ల వచ్చే నష్టాల సంక్లిష్టత ఇప్పటికే ప్రారంభమైంది. రాబోయే నెలల్లోనూ ఇది కొనసాగే అవకాశం ఉంది. దీంతో మా అంచనాలకు ప్రతికూలతలు సృష్టిస్తుందని జోషి అన్నారు.

టీడీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలు

- మొదటి పేజీ తరువాయి

టీడీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలు అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఒక మాట... అధికారపక్షంలో మరో మాట... గత 10 ఏళ్లుగా ఈ రెండు పార్టీల ప్రభుత్వాలు చేసింది దారి దోపిడీ తప్ప మరొకటి కాదని మండిపడ్డారు. వ్యాట్ పేరుతో ఏ రాష్ట్రంలో లేనంతగా ప్రజలపై పన్ను పోటు విధించారని ఆరోపించారు. దేశంలోనే అత్యధిక పన్నులు వేసిన రాష్ట్రంగా ముందువరసలో పెట్టి... రాష్ట్ర ప్రజానీకాన్ని లూటీ చేశారని షర్మిల మండిపడ్డారు. "ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ ధర రూ. 109.60, డీజిల్ ధర రూ. 97.47గా ఉంది. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడులో పెట్రోల్ రూ. 100.86, డీజిల్ రూ. 92.39బీ కర్ణాటకలో పెట్రోల్ రూ. 102.90, డీజిల్ రూ. 88.99బీ తెలంగాణలో పెట్రోల్ రూ. 107.46, డీజిల్ రూ. 95.70గా ఉన్నాయి. ఈ లెక్కల ప్రకారం, ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉన్నాయని స్పష్టమవుతోంది" అని షర్మిల వివరించారు. చంద్రబాబు విపక్ష నేతగా ఉన్నప్పుడు లీటరుకు రూ. 17 తగ్గించాలని డిమాండ్ చేశారని, ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. గతంలో జగన్ కూడా పెట్రోల్, డీజిల్ ధరలపై విమర్శలు చేసి, అధికారంలోకి వచ్చాక వాటిని పెంచారని గుర్తు చేసింది. రెండు పార్టీలు కలిసి ప్రజల నుంచి రూ. 50 వేల కోట్లు వసూలు చేశాయని ఆరోపించారు. "కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఇంధనం ధరలు తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు మీరు అధికారంలో ఉన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎప్పటి నుంచి ధరలు తగ్గిస్తారో సమాధానం చెప్పాలి. 17 రూపాయలు ధర తగ్గించి ఇచ్చిన హామీ వెంటనే నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

ప్రజలే ఫస్ట్... ఇదే మన విధానం

- మొదటి పేజీ తరువాయి

కూటమికి 93 శాతం స్ట్రైక్‌రేట్ రావడానికి ఇదే కారణమని, ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎక్కువ ఆశలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలంటే తగినంత ఆదాయం ఉండాలని, అప్పులతో చేస్తే అవి స్థిరంగా ఉండవని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్లు అప్పులు చేసిందని, వాటిని తీర్చడానికి వడ్డీలు కట్టాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లాల్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలని, మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ఉత్పత్తులు రావాలని ముఖ్యమంత్రి అన్నారు. రాబోయే 5 ఏళ్లలో గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాలు సాధించేలా ముందుకెళుతున్నామని, పర్యాటకంలో 20 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. జీఎస్టీపై సమీక్షలు చేసి బకాయిలు వసూలు చేయాలని, పన్ను ఎగవేతదారుల పట్ల కఠినంగా ఉండాలని నిర్దేశించారు. స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను కూడా ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు. మున్సిపల్ శాఖలో ఫిర్యాదులు రాకుండా ఉన్నప్పుడే బాగా పనిచేసినట్లు భావిస్తామని, శాంతి భద్రతల విషయంలో రాజీపడొద్దని, గంజాయి సరఫరా చేసి, రౌడీయిజం చేసేవారి పట్ల ఉక్కుపాదం మోపాలని, శాంతిభద్రతల పరిరక్షణకు కలెక్టర్లు జిల్లా ఎస్పీలతో కలిసి పనిచేయాలని చంద్రబాబు ఆదేశించారు.

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి అనర్హుల నుంచి రూ. 416 కోట్లు రికవరీ

పెన్ పవర్ డెస్క్:పీఎం కిసాన్ సమ్మాన్ నిధి అనర్హుల నుంచి రూ. 416 కోట్లు రికవరీ చేసినట్లు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఈ పథకంలో అనర్హుల ఏరివేతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.
పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ. 6 వేలను మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. 2019లో ఈ పథకం ప్రారంభం కాగా, ఇప్పటి వరకు 19 విడతల్లో రూ. 3.68 లక్షల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం ప్రారంభంలో స్వీయ ధృవీకరణ ఆధారంగా లబ్ధిదారుల పేర్ల నమోదుకు అనుమతించారు. ఇప్పటికే 100 శాతం ఆధార్ సీడింగ్ పూర్తి చేయగా, ఆధార్, ఆదాయపన్ను శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖల వద్ద ఉన్న సమాచారంతో అనర్హులను ఏరివేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, చట్టబద్ధ పదవుల్లో ఉన్నవారు ఈ పథకం కింద లబ్ధిపొందితే వారి నుంచి రికవరీ చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందే రైతుల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, పీఎం కిసాన్ ఆన్‌లైన్ పోర్టల్‌లో స్వయంగా రిజిస్టర్ చేసుకోవచ్చని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి తెలిపారు.

హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్ లు...

- మొదటి పేజీ తరువాయి

పరిష్కారం కనుగొనేందుకు జీహెచ్ఎంసీ, హైడ్రా కలిసి ఈ కమిటీలను వేయాలని నిర్ణయించాయి. వరద ముంపుతో పాటు అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సమావేశమయ్యారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలు, అగ్నిప్రమాదాల నివారణపై సమీక్ష జరిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక శాఖతో పాటు హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వర్షాకాలంలో వరద ముంపు నివారణతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసేందుకు ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో మరో కమిటీని వేయాలని నిర్ణయించారు.

చంద్రబాబు, పవన్ కల్యాణ్ కాంబినేషన్ బాగుంది

పెన్ పవర్ డెస్క్:ప్రముఖ సినీనటుడు సుమన్ తిరుపతిలో ఏపీలోని కూటమి ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాంబినేషన్ బాగుందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజలు మెచ్చే పాలన అందిస్తోందని కితాబిచ్చారు. అన్ని పథకాలను ఒక్కసారిగా అమలు చేయడం ఎవరి వల్లా సాధ్యం కాదని, ఒక్కొక్క పథకాన్ని చంద్రబాబు అమలు చేస్తూ వెళుతున్నారని తెలిపారు. ఇక పవన్ కల్యాణ్... నటుడిగా, రాజకీయ నాయకుడిగా బ్యాలెన్స్ గా పనిచేస్తున్నారని సుమన్ చెప్పారు. తిరుమలలో ఎన్నో మార్పులను గమనించానన్నారు. టీటీడీ ఛైర్మన్ గా బి.ఆర్.నాయుడు బాధ్యతలు స్వీకరించిన తరువాత మార్పులను గమనిస్తున్నానని తెలిపారు. పాలకమండలి సమావేశాల్లో సామాన్య భక్తులకు అవసరమయ్యే నిర్ణయాలనే తీసుకుంటున్నారన్నారు. సామాన్య భక్తులకు గదులు సులువుగా దొరుకుతున్నాయని, గంటల తరబడి కాకుండా త్వరితగతిన భక్తులకు దర్శనభాగ్యం లభిస్తోందని చెప్పారు. ఇక విదేశాల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణంతో ప్రజల్లో భక్తిభావం మరింత పెంపొందే అవకాశం ఉంటుందని సుమన్ పేర్కొన్నారు. హిందీ భాష అవసరమే, కానీ బలవంతంగా ఆ భాషను రుద్దాలని చూడడం మాత్రం మంచిదికాదన్నారు. ఇక దళపతి విజయ్ తమిళ రాజకీయాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడని సుమన్ చెప్పుకొచ్చారు.

జగన్ అపర గోబెల్స్ లా మాట్లాడుతున్నారు

పెన్ పవర్ డెస్క్:మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ అపర గోబెల్స్‌లా మాట్లాడుతున్నారని, మరో మూడేళ్లలో అధికారంలోకి వస్తానని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. అయితే, ఆయన వచ్చేది రాజమండ్రి సెంట్రల్ జైలుకేనని జోస్యం చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్, మైనింగ్ కుంభకోణాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. జగన్ మళ్లీ జైలు జీవితం గడపవలసి వస్తుందని స్పష్టం చేశారు.
జగన్ పాలనలో పంటలకు బీమా చెల్లించకపోవడంతో రైతులు వేల కోట్ల రూపాయలు నష్టపోయారని గోరంట్ల ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గ్రామాల్లో కనీసం రోడ్లు కూడా వేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ఆదుకుంటున్నామని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. మే నెలలో తల్లికి వందనం, జూన్‌లో అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. రానున్న పుష్కరాలకు రాజమండ్రి, దాని పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఇక, రాజమండ్రిలో 12 ఎకరాల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణం జరగనుందని, ఈ విషయమై ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్నితో చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. గతంలో వైసీపీ కార్యాలయానికి అధికారులు వెంటనే స్థలం కేటాయించారని, టీడీపీ కార్యాలయానికి స్థలం అడుగుతున్నా ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు.
నియోజకవర్గాల పునర్విభజనపైనా గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పందించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ అంశంపై కేంద్రంతో అంతర్గతంగా చర్చిస్తున్నారని తెలిపారు. ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నందున ఈ విషయాన్ని బహిరంగంగా వెల్లడించకూడదని ఆయన పేర్కొన్నారు. జనాభా విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ఎంతో బాధ్యతగా వ్యవహరించాయని, ఇప్పుడు జనాభా ప్రాతిపదికన సీట్లు తగ్గించడం సముచితం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రసాదంపై జీఎస్టీ మినహాయింపు

పెన్ పవర్ డెస్క్:జీఎస్టీ నుండి ఆలయ ప్రసాదాలను మినహాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై జరిగిన చర్చలో ఆమె ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు కీలక విషయాలను వెల్లడించారు. దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలపై జీఎస్టీ వర్తించదని ఆమె స్పష్టం చేశారు.
అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులలో నెలకొన్న అనిశ్చితిని తొలగించే క్రమంలో
ఆన్‌లైన్ ప్రకటనలపై విధిస్తున్న ఈక్వలైజేషన్ లెవీ/డిజిటల్ పన్నును రద్దు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇది కూడా ఒకటి.

పదవులు రాకుంటే అసంతృప్తి సహజమే

పెన్ పవర్ డెస్క్:పదవులు రాకుంటే ఎవరికైనా అసంతృప్తి కలగడం సహజమేనని, ప్రస్తుతం తాను కూడా అసంతృప్తితోనే ఉన్నానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానం ఆమోదం తెలిపిందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

నిన్న పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కే.సీ. వేణుగోపాల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణతో పాటు తాజా రాజకీయ అంశాలపై చర్చించారు.

నితీశ్ మానసిక ఆరోగ్యంపై మెడికల్ బులెటిన్ విడుదల చేయాలి

- మొదటి పేజీ తరువాయి

ప్రజల దృష్టి నుంచి తప్పించుకోవడానికి ముఖ్యమంత్రి సన్నిహితులు ఇలా చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ మానసిక స్థితిపై సందేహాలు కలుగుతున్నాయని, ఆయన వైద్య నివేదికను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల బీపీఎస్సీ పరీక్షలపై జరిగిన ఆందోళన సమయంలో రాష్ట్రంలో ఏం జరుగుతుందనేది ఆయనకు తెలియదనే విషయం తనకు అర్థమైందని ఆయన అన్నారు. ఆయన ఆరోగ్యంపై మెడికల్ బులెటిన్ విడుదల చేస్తే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని వ్యాఖ్యానించారు. అయితే, ఇలాంటి వాటికి ముఖ్యమంత్రి అస్సలు అంగీకరించరని చురక అంటించారు. నితీశ్ మానసిక ఆరోగ్యంపై ఆయన సన్నిహితుడు సుశీల్ మోదీ 2023లో మొదటిసారి ఆందోళన వ్యక్తం చేశారని వ్యాఖ్యానించారు.

ఆస్తి పన్ను బకాయి ఉన్న వారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్

పెన్ పవర్ డెస్క్:ఆస్తి పన్ను బకాయి ఉన్న వారికి ఏపీలోని కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పన్ను బకాయిదారులకు రాయితీ ప్రకటిస్తూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెలాఖరులోగా పన్ను చెల్లించేవారికి వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ ప్రకటిస్తూ జీవో విడుదల చేసింది. ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో వినతులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. ఈ నిర్ణయంతో కోట్లాది రూపాయల బకాయిలు వసూలు అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో పన్ను బకాయి పడ్డవారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ముద్దాయికి పోలీసులతో సెల్యూట్ కొట్టిస్తారా?

- మొదటి పేజీ తరువాయి

జగన్ వద్ద వాపోయాడు. అందుకు జగన్ స్పందిస్తూ... ధైర్యంగా ఉండు, మనం మళ్లీ అధికారంలోకి వస్తున్నాం... నిన్ను కొట్టిన ఆ డీఎస్పీ, ఆ సీఐతోనే నీకు సెల్యూట్ కొట్టిస్తా అని పవన్ కుమార్ తో అన్నారు.
జగన్ వ్యాఖ్యలపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య స్పందించారు. జగన్ గారూ... ఓ కేసులో ముద్దాయిగా ఉన్న పవన్ అనే వ్యక్తిని పోలీసులు విచారిస్తే... మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సీఐ, డీఎస్పీతో ముద్దాయికి సెల్యూట్ కొట్టిస్తాననడం తగునా? అని ప్రశ్నించారు. ఐదేళ్లు సీఎంగా రాష్ట్రానికి ఇలాగే చేశారా? పోలీసులను బ్లాక్ మెయిల్ చేస్తారా? అసాంఘిక శక్తిలా మాట్లాడతారా? అని వర్ల రామయ్య నిలదీశారు.

పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవానికి నన్ను పిలవలేదు

- మొదటి పేజీ తరువాయి

సందర్భంగా ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని వైసీపీ ఎంపీ తనూజా రాణి అంటున్నారు. అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవానికి తనను పిలవలేదని ఆమె ఆరోపించారు. అరకు నియోజకవర్గ ఎంపీనైన తనను పిలవకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇది కచ్చితంగా తనను అవమానించడమేనని తనూజా రాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా వ్యవహరించాల్సిన కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని, దీనిపై లోక్ సభ స్పీకర్ కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఒక ఎంపీగా ఉన్న తననే పట్టించుకోని నేతలు ఇక ప్రజలను ఏం పట్టించుకుంటారని తనూజా రాణి విమర్శించారు.

దేనికైనా సిద్ధంగా ఉన్నా

- మొదటి పేజీ తరువాయి

హామీలను అమలు చేయాలని అడిగితే కేసులు పెడుతున్నారని కాకాణి మండిపడ్డారు. ఏదో ఒక రకంగా తనపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. తాజాగా క్వార్ట్జ్ కి సంబంధించి కేసు పెట్టారని దుయ్యబట్టారు. తాను తప్పు చేయలేదని... దేనికైనా సిద్ధంగానే ఉన్నానని చెప్పారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుల పరిహారం అందజేత

సహాయక కేంద్రం ద్వారా ముగ్గురు బాధితులకు రు.1,50,000/-లు పరిహారం

క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 25 :విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ వారి కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితుల కు పరిహారం అందేవరకు కావలిసిన సహాయం అందజేయడం జరుగుతున్నది. ఈ సహాయ కేంద్రం తీసుకున్న చర్యలు ఫలితంగా ఇటీవల హిట్ %డ% రన్ ప్రమాదాల్లో తీవ్ర గాయాలపాల యిన గొంతిన అచ్చిబాబు, బర్లంగి వెంకట రమణ సన్నాఫ్ రాము, గట్టు తులసి భాయ్ అను వారికి ఒక్కొక్కరికి రూ.50,000/- వారి యొక్క బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరిగింది. రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం 24 మంది బాధితులకు మొత్తముగా 22 లక్షల 50 వేల రూపాయలు పరిహారాన్ని ఇన్సు రేన్సు కంపెనీల ద్వారా అందించడం జరిగినది. హిట్ అండ్ రన్ కేసుల్లో ఎవరికైనా సహాయం కొరకు రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం నందు గాని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 799509579 3 కి గాని సంప్రదించగలరు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

బిల్డర్‌తో కుమ్మక్కై అక్రమ నిర్మాణం కట్టిస్తున్న ప్లానింగ్ సెక్రటరీ సాహితి!

466 సచివాలయంలో చక్రం తిప్పుతున్న ప్లానింగ్ సెక్రటరీ!

- అదనపు అంతస్తు నిర్మాణానికి బిల్డర్ నుంచి లక్షల్లో వసూళ్లు!
- జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి!
- అనుమతులకు వ్యతిరేకంగా నిర్మాణాలకు ప్రోత్సాహం!
- ఏసీపీ, టిపిఓ దృష్టికి వెళ్లకుండా బిల్డర్ తో మంతనాలు!
- అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికలు డిమాండ్!

గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 25 : జోన్ 8, జీవీఎంసీ 89వ వార్డు, కొత్తపాలెం, భగత్ సింగ్ నగర్, 466 సచివాలయం వార్డ్ ప్లానింగ్ సెక్రెటరీ సాహితి అధికారం చేతిలో పెట్టుకొని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, అక్రమ సంపాదనలో మునిగి తేలుతున్నాదని, అనుమతులకు వ్యతిరేక నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సచివాలయం పరిధిలో పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు లేకుండా అక్రమ అంతస్తులు జరుగుతున్నాయని, సెక్రెటరీపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులకు వ్యతిరేక నిర్మాణాలకు బిల్డర్లతో కుమ్మక్కై లక్షలలో ముడుపులు తీసుకొని, ఏసిపి డిపిఓ, టిపిఎస్ల దృష్టికి వెళ్లకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాంతంలో కడుతున్న నిర్మాణాలకు ఒక్కొక్క భవనానికి ఒక్కొక్క రేటు నిర్ణయించి, అక్రమ వసూళు ల్లో హద్దు అదుపు లేకుండా అక్రమాలకు పాల్పడటంలో ఆమెకు వెన్నతో పెట్టిన విద్యాని, సెక్రెటరీ సహకారంతోనే అనేక అక్రమ అంతస్తులు గతంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని స్థానికంగా తీవ్ర విమర్శలు చేస్తున్నాడు. అందులో ప్రధానంగా ఈ నిర్మాణమే ప్రత్యక్ష సాక్ష్యం. ప్లానింగ్ సెక్రెటరీ సలహా మేరకు అక్రమముగా అదనపు అంతస్తు కడుతున్న సెక్రెటరీ పట్టించుకోకపోవడమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది. ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా మేనేజ్ చేసేందుకు బిల్డర్ నుంచి భారీ వసూలు చేశారనే ఆరోపణలు నిజమేనని, ఈ వ్యవహారం రుజువు చేస్తుంది. బిల్డర్ పర్మిషన్ లేకుండా ఇష్టం వచ్చినట్లు కడుతున్నప్పటికీ ప్లానింగ్ సెక్రటరీ పట్టించుకోకపోవడం శోచనీయం. అనధికారకంగా అదనపంతస్తు నిర్మించడం వల్ల జీవీఎంసీకి రావలసిన లక్షల్లో ఫీజులు గండి పడుతున్నాయి. టౌన్ ప్లానింగ్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ లో అనుమతులు లేని అదనపు అంతస్తులు కట్టించకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ నిర్మాణదారుడిచ్చిన కాసులకు కక్కుర్తిపడి ప్రోత్సహిస్తున్నారనేది ఈ బిల్డింగ్లు బట్టి తెలుస్తుంది! ప్లాన్ లేకుండా అదనపంతస్తులు కట్టించడానికి ఒక్కొక్క నిర్మాణానికి ఒక్కొక్క రేటు కట్టి, అక్రమ సంపాదన దండుకుంటున్నారు. అందుకోసమే ఇప్పటివరకు బిల్డింగ్ పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి స్థానిక ప్లానింగ్ సెక్రటరీ పైన, అనుమతులకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న బిల్డింగ్ పైన చర్యలు తీసుకోవాలని స్థానికలు కోరుకుంటున్నారు!

రణజిల్లేడ వద్ద రిజర్వాయర్ నిర్మించండి.

చంద్రబాబుకు విన్నవించిన టిడిపి అరకు నియోజకవర్గ ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర

అరకులోయ పెన్ పవర్ 25:అరకులోయ నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్య పరిష్కారానికి మినీ రిజర్వాయర్లు నిర్మించాలని వాటికి నిధులను మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అరకు నియోజకవర్గ ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర కోరారు. అమరావతిలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అరకు నియోజవర్గ సమస్యలపై విన్నవించారు. అరకు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సాగు, తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన కోరారు. అరకు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.వందలాది క్యూసెక్కుల నీరు వృధాగా పోతున్న దాన్ని వడిసిపట్టి సాగు, తాగునీటి కోసం మళ్లించే విధంగా ప్రణాళిక రూపొందిస్తే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని వివరించారు. పద్మాపురం పంచాయతీ రణజిల్లేడ వద్ద నీరు నిత్యం వృధాగా పోతుందని అక్కడ మినీ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం ద్వారా సుమారుగా 1000 ఎకరాలకు పైబడి రైతులకు సాగునీరు అందించొచ్చునని ఆయన %శ్రీ% వివరించారు. మినీ రిజర్వాయర్ నిర్మాణం ద్వారా ఎంతో కాలంగా అరకు టౌన్షిప్ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య కూడా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. చిట్టెంగొంది మినీ రిజర్వాయర్ అరకు మండలం మాదల పంచాయతీ చిట్టెంగొంది వద్ద మినీ రిజర్వాయర్ నిర్మాణం జరిగితే వేలాది ఎకరాలకు సాగు నీరు అందించవచ్చు అన్న విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు సియ్యారి దొన్ను దొర వివరించారు. అక్కడ రిజర్వాయర్ నిర్మాణంతో మూడు పంటలు పండేందుకు అవకాశం ఉంటుందని దీంతోపాటు నందివలస, దుమ్మగుడ్డి, బట్టివలస, మజ్జి వలస, బొంద్రి గూడ, ముసిడి గూడ తదితర గ్రామాలకు సాగు, తాగునీరు తోపాటు మరో 700 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్న వివరించారు. ఈ కార్యక్రమంలో పెదబయలు మాజీ ఎంపీపీ వెచ్చంగి కొండయ్య పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, పద్మపురం మాజీ సర్పంచ్ మహదేవ్ , సీనియర్ నాయకులు చిన్ని , వెంకటరావు తదితరుల ఉన్నారు.

మిర్చి రైతులు గిట్టుబాటు ధర లేక ధర్నాలు

- రైతు కన్నీరు, కష్టాలను పట్టించుకునే తీరిక లేదు
- యాదవ మహిళ ప్రాతి నిధ్యం వహించడం బహుశా ఇష్టం లేకపోవచ్చు
- రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
- కూటమి పాలనలో రైతుల గోడు అరణ్యరోదన
- గిట్టుబాటు రేటు దక్కక అల్లాడుతున్న రైతాంగం
- తెలుగుదేశం ఎప్పుడు అధికారంలో ఉన్నా ఇదే పరిస్థితి
- మండిపడ్డ శాసనమండలి ప్రతి పక్షనేత బొత్స సత్యనారాయణ
- మిర్చి రైతులు ధర్నాలు చేస్తుంటే కనిపించడం లేదా?
- దెబ్బతిన్న అరటి రైతులను ఆదుకేనే చర్యలే ఏవీ?
- పంటను చెరకు రైతులు తగలబెట్టుకుంటుంటే ఏం చేస్తున్నారు?
- ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించిన బొత్స సత్యనారాయణ

స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 25 :రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్య నారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడు తుంటే కూటమి సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభు త్వం కళ్ళు తెరిచి రైతాంగాన్ని తక్షణం ఆదుకో వాలని, లేనిపక్షంగా వైయస్ఆర్‌సీపీ నుంచి రైతు పోరును ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చ రించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే. తెలు గుదేశం ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడినా రైతులకు కడగండ్లు తప్పడం లేదు. కరువు,లేదంటే అతి వృష్టి, గిట్టుబాటు ధరలు లేకపోవడం వంటి పరి ణామాలను రైతులు చవిచూస్తున్నారు. దీనికి తగట్టుగా మొదటి నుంచి చంద్రబాబుకు వ్యవ సాయం అంటే చిన్నచూపు, వ్యవసాయం దం డుగ అన్న భావనే ఉంది. దానికి అద్దం పట్టేలా తాజాగా రాష్ట్రంలో రైతులు ఆందోళనలు చేస్తున్నారు. మిర్చి రైతులు గిట్టుబాటు ధర లేక ధర్నాలు చేస్తున్నారు. కొనేవారు లేక మిర్చి యా ర్డుల్లో లక్షల బస్తాల మిర్చీ నిల్వలు పెరుకు పో తున్నాయి. ఇటీవల వైయస్ జగన్ గుంటూరు మిర్చి మార్కెట్‌ను సందర్శించి, వారికి అండగా మాట్లాడారు. వెంటనే సీఎం చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి కేంద్రం ద్వారా కొనుగోళ్ళు చేయిస్తానని ప్రకటించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం తరుపు న ఒక్క బస్తా అయినా కొనుగోలు చేశారా? కూటమి ప్రభుత్వ నిర్వాకంకు విసిగిపోయిన మి ర్చి రైతులు రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు చేస్తున్నా ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదు. రైతులను ఆదుకునే ఆలోచనే లేదు,రాయలసీమలో ఈదు రుగాలులతో అరటిపంట దెబ్బతిన్నది. పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుందుకు ప్రభు త్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కరోనా సమయంలోనూ అరటి పంటకు రేటు లేకపోతే సీఎంగా వైయస్ జగన్ ప్రభుత్వం తరుపున అరటిని పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలకు పంపి మార్కెట్ కల్పించారు. కానీ చంద్రబాబుకు మాత్రం అరటి రైతుల గోడు కనిపించడం లేదు. వారిని ఆదుకోవాలనే కనీస ఆలోచనే లేదు. ఉత్తరాంధ్రలో చెరకు రైతులు రేటు లేక చివరికి తమ పంటను తామే తగలబెట్టుకుంటుంటే, కూటమి ప్రభుత్వం నిద్రపోతోంది. రైతు కన్నీరు, కష్టాలను పట్టించుకునే తీరిక లేదు. ఉత్తరాంధ్ర లోని చోడవరం షుగర్ ఫ్యాక్టరీ ఇప్పటికే 89,0 00 టన్నులు చెరకు క్రష్ చేసినా ఒక్క రూపాయి కూడా రైతులకు చెల్లింపులు చేయలేదు. పాత బకాయిలు కూడా అలాగే ఉన్నాయి. రైతులకు కోట్లాధి రూపాయల బకాయిలు పడింది. చెరకు రైతుల పట్ల తక్షణం స్పందించాల్సిన ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోంది. అలాగే టమాట, పొగాకు రైతులు కూడా రేటు లేక నష్టపోతున్నా రు. వైయస్ఆర్‌సీపీ హయాంలో రూ.మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశాం. మార్కెట్ ఇంట్రవెన్షన్‌తో మద్దతు ధరకు కొనుగోళ్ళు చేశాం. ప్రకృతి వైఫరీత్యాల సమ యంలో రైతులకు అండగా నిలబడ్డాం. ఇటువం టి ఏ ఒక్క చర్య కూడా కూటమి ప్రభుత్వం నుంచి కనిపిచడం లేదు.మీడియా ప్రశ్నలకు సమాధానం ఇస్తూ విశాఖపట్నం కార్పోరేషన్ లో మేయర్‌గా ఉన్న యాదవ సమాజికవర్గానికి

-4లో

అక్రమ షెడ్డు నిర్మాణానికి అనుమతులతో పనిలేదు

కాసులిస్తే ఎలాంటి నిర్మాణాలైనా చక చక కానియేచ్చు!

ఫిర్యాదులు వస్తే.. మా దృష్టికి రాలేదంటూ బుకాయింపు!

భారీ అగ్ని ప్రమాదాలకు ఎవరు బాధ్యులు!

జీవీఎంసీ ఆదాయానికి గండి కొట్టిన నిర్మాణదారుడు!

చోద్యం చూస్తున్న ఏసీపీ, టిపిఓ, టి పి ఎస్ అధికారులు!

గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 25 : కాసులిస్తే అనుమతులతో పనిలేదు. ఎలాంటి నిర్మాణమైన చక చక కానియేచ్చు. ఫిర్యాదులు వస్తే మాత్రం మా దృష్టికి రాలేదు పరిశీలిస్తామంటూ టౌన్ ప్లానింగ్ అధికారులు బుకాయిస్తారు. భవిష్యత్తులో తమకు ఎలాంటి ఇబ్బంది రాకూడదనే దూరదృష్టితో అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి "మమా" అనిపిస్తున్నారు. చర్యలు ఏవి..? అని ప్రశ్నిస్తే నోటీసులు ఇచ్చాం, ఉన్నతాధికారులకు తెలియజేశాం, ఇక మా చేతులో ఏమీ లేదంటూ తప్పించుకుంటారు. కానీ రోడ్లపై చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న నిరుపేదలు, బలహీనులపై ప్రతాపం చూపించి, ముందు వెనుక చూడకుండా కూల్ చేస్తారు. ఇదే జోన్ 8 పట్టణ ప్రణాళిక విభాగం టౌన్ ప్లానింగ్ అధికారులు చేస్తున్న నిర్వాహకం. సాధారణంగా భవన నిర్మాణానికి జీ ప్లస్ టూ అనుమతులు లేదా జీ ప్లస్ ఫైవ్ అనుమతులు జారీ చేస్తారు. జనావాసాల మధ్య భారీ గోదాంలు లేదా షెడ్లు నిర్మాణం చేసేందుకు మాత్రం ఎటువంటి అనుమతులు జారీ చెయ్యరు. కానీ ఈ జోన్లో ఎటువంటి అనుమతులు లేకుండా భారీ షెడ్లు నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. గోపాలపట్నం, స్మశానం ఎదురుగా పెట్రోల్ బంక్ పక్కన ఓ వ్యక్తి భారీ షెడ్డు నిర్మాణం చేపట్టాడు. ఇంత భారీ ఎత్తున అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది. అక్రమ నిర్మాణాలు,షెడ్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి, అనుమతులు లేకుండా కడుతున్న వాటిపై ముందస్తుగా నోటీసులు ఇవ్వాలి. నోటీసు సమయం పూర్తయినప్పటికీ సరైన రీతిలో నిర్మాణదారుడి నుంచి స్పందన రాకపోతే ఆ నిర్మాణాన్ని కూల్చేయాల్సిందిగా నిబంధనలు చెప్పుతున్నప్పటికీ ఇక్కడ అక్రమ నిర్మాణాల విషయంలో తమ తప్పు ఏమీ లేదు అనిపించుకునే విధంగా మాత్రమే టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులతో పని కానిస్తున్నారు. కానీ సదరు నిర్మాణాన్ని పూర్తిగా ఆపేయడం గాని, లేదా కూల్చివేసే దిశగా గాని అడుగులు వేయడం లేదు. అక్రమ నిర్మాణాలపై ఏమి చర్యలు తీసుకున్నారని ప్రశ్నిస్తే వారి నుంచి వచ్చే మొదటి సమాధానం చూస్తాం.. పరిశీలిస్తామని, నోటీసులు ఇచ్చామనే మాత్రమే తప్ప మరో విషయం ఉండదు.

భవిష్యత్తులో ప్రమాదాలు తప్పవు..

జనావాసాల మధ్య అక్రమ షెడ్లు, గోదాంలు నిర్మిస్తే, గతంలో జరిగే అగ్ని ప్రమాదం తరహాలో భవిష్యత్తులో అదే తరహా ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. అనుమతులు తీసుకొని భారీ నిర్మాణాలు చేపట్టిన భవనాల్లోనే సరైన జాగ్రత్తలు పాటించకపోవడం ప్రమాదాలకు దారితీస్తోంది. అలాంటి సందర్భంలో ఇలా అక్రమంగా నిర్మించిన షెడ్ల నిర్మాణాల పట్ల ఏమాత్రం జాగ్రత్తలు తీసుకుంటారో తెలియదు. అలాంటి తరుణంలో ఎక్కడికక్కడ గోదాంలు షెడ్ల నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అవసరం అధికారులకు ఎంతైనా ఉంది. అనుమతులు లేకపోయినా సదరు షెడ్ యజమాని సదివాలయం ప్లానింగ్ సెక్రెటరీ అండదండలతో చక చక రేకుల షెడ్డును నిర్మించేశాడు. సెలవు దినాల్లో షెడ్ కడుతూ మిగతా రోజుల్లో పనులు నిలుపుదల చేస్తున్నాడు. ఖాళీ స్థలానికి జీవీఎంసీకి కట్టవలసిన లక్ష రూపాయలు టాక్స్ లు కట్టకుండా జీవీఎంసీ ఆదాయానికి భారీ గండి కొట్టాడు. అంతేకాకుండా ఎవరికి అనుమానం రాకుండా కొన్ని రోజులు వరకు పైన పరదాలతో మంతనాలు జరుపుతూ.. ఒకే రోజులో షెడ్ నిర్మించేశాడు. ఇది అధికారుల సలహా, లేక నిర్మాణదారుల తెలివో తెలియదు కానీ, ఎవరికి అనుమానం రాకుండా దాదాపుగా షెడ్ పూర్తిచేస్తారు. ఇలాంటి నిర్మాణాలు పదుల సంఖ్యలో కనిపిస్తాయి. కొన్ని షెడ్ల నిర్మాణం పూర్తయి కొన్ని సంవత్సరాలు గడిచిపోతున్నాయి. ఇంత దర్జాగా భారీ షెడ్ నిర్మాణం జరుగుతుంటే ఏసీపీ, టీపిఓ, టిపిఎస్ కి తెలియకుండా జరుగుతాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

హుకుంపేటలో వాహనాలు తనిఖీ చేసిన జిల్లా రవాణా అధికారి ప్రసాద్

పెన్ పవర్ హుకుంపేట మార్చి 25. హుకుంపేటలో ద్విచక్ర వాహనాలు మరియు జీపులు కార్లను తనిఖీ చేసిన.జిల్లా రవాణా అధికారి ప్రసాద్. మరియు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసు. వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనాలు నడుపుతున్న ప్రతి డ్రైవర్ కచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలని మరియు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను వాహన యజమానులు.తప్పనిసరిగా కలిగి ఉండాలని. జిల్లా రవాణా అధికారి తెలియజేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమానులదే పూర్తి బాధ్యతని. ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

అలాగే లైసెన్స్ లేని డ్రైవర్లకు ఫైన్ విధించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మరి ఒకసారి. పట్టుబడితే వాహనాలను సీజ్ చేస్తామని ఆయన అన్నారు. అలాగే ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించుకోవాలని. నిర్దిష్టమైన వేగంలో ప్రయాణించాలని. ఆయన ప్రయాణికులను కోరారు. ప్రైవేట్ వాహనాలు నడుపుతున్న వారు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని. అన్నారు.

మాజీ జెడ్పిటిసి మామిడి చంద్రరావుని పరామర్శించిన వైసీపీ నాయకులు

గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 25:మండలంలోని సంకాడ పంచాయతీ చిన్నాజడుమూరు గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి వైసిపి సీనియర్ నాయకులు మామిడి చందర్రావు ని తన స్వగృహంలో మండల వైఎస్ఆర్సిపి నాయకులు పరామర్శించారు.గత నాలుగు రోజుల క్రితం తీవ్ర అస్వస్థకు గురై అనారోగ్యంతో బాధపడుతు వైద్య పరీక్షలు చేసుకుని విశ్రాంతి తీసుకుంటున్న మాజీ జడ్పిటిసి మామిడి చందర్రావు త్వరగా కోలుకోవాలని వైసిపి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్,వైస్ ఎంపీపీ లోతా దేముడు,సంకాడ సర్పంచ్ దేశగిరి నాగులమ్మ,దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు విష్ణుమూర్తి,నాయకులు కంకిపాటి నారాయణ,చల్ల నరేష్ తదితరులు వారిని పరామర్శించి ఆయనకు మనోధైర్యం కల్పించారు.

సంతబయలు జంక్షన్ నుండి దాలిగుమ్మడి గ్రామం వరకు సీసీ రోడ్డు గ్రాండ్

● ఎం.పి.పి.నిధులతో హుకుంపేటలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

హుకుంపేట,పెన్ పవర్ మార్చి 25.అల్లూరి జిల్లా హుకుంపేట మండలలో 6 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అరకు శాసనసభ్యుడు రేగం మత్స్యలింగం హుకుంపేట మండల కేంద్రంలో సంతబయలు జంక్షన్ నుండి దాలిగుమ్మడి గ్రామం వరకు 6. లక్షల రూపాయల మండల ప్రజా పరిషత్ నిధులు క్రింద మంజూరైన నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను అరకు స్థానిక శాసనసభ్యుడు రేగం మత్య లింగం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా అయన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా చేయాలని కచ్చితమైన నాణ్యత పాటించాలని సరే వేగంగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో హుకుంపేట ఎం.పీ.పీ కూడా రాజబాబు హుకుంపేట సర్పంచ్ సమిడి వెంకట పూర్ణిమ హుకుంపేట వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి అనిల్ హుకుంపేట టిడిపి ఎంపీటీసీ సభ్యురాలు కొమ్మ రమా బారపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ రూప వార్డ్ మెంబర్స్ గొంతలి బాలన్న నాగబాబు హుకుంపేట పిసా కమిటీ సభ్యుడు నాగమణి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

28న జీకే వీధి,ఆర్వి నగర్ 29న పెదవలస సంతలకు ఆశీలు వసూలు వేలం పాట

డిడివో సెక్రెటరీ కిట్లంగి బాలకృష్ణ

గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 25: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో గల జీకే వీధి గ్రామపంచాయతీ నందు మార్చి 28వ తేదీన 2025 -26 ఆర్థిక సంవత్సరానికి గాను సంత ఆశీలు వసూలు చేయుటకు గాను వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ సెక్రెటరీ కిట్లంగి బాలకృష్ణ మీడియాకు తెలిపారు. అలాగే మార్చి 29వ తేదీన పెదవలస సంత ఆశీలు వసూలుకు గాను గ్రామపంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం పాట నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఆశీలు వసూలు చేయటం కొరకు ఆసక్తిగల వారు వేలంపాటలో పాల్గొనదలచిన వారు స్థానిక పంచాయతీ వాసులై ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొవాలని తెలిపారు.

రైతులు జీడి పంటకు అధిక ధర పొందాలి. నీల్ కాంత్

గుమ్మలక్ష్మీపురం 25,మర్చి పెన్ పవర్ :రాష్ట్ర రైతు సాధికార సంస్థ సహకారంతో రైన్ ఫారెస్ట్ అలియన్స్ నిర్వహణలో చేపడుతున్న రైన్ ఫారెస్ట్ అలియన్స్ సర్టిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా, మూడు రోజుల పాటు శిక్షణ నిర్వహించడం జరుగుతుంది. ఈ మేరకు పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్ములక్ష్మి పురం మండలం, బుడ్డెమ్మ ఖర్జ గ్రామంలో మంగళవారం నాడు సౌత్ ఆసియా సర్టిఫికేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ నీల్ కాంత్ ఆధ్వర్యంలో ఆది తల్లి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేయన్ ఫారెస్ట్ అలియన్స్ గత 38 సంవత్సరాల నుంచి కాఫీ, టీ, ,అరటి,కోకో,పామ్ ఆయిల్, జీడిమామిడి, సుగంధ ద్రవ్యాలు మొదలగు పంటలకు సర్టిఫికేషన్ చేయడం జరుగుతుందని అన్నారు, అంతే కాకుండా సుమారు 70 కి పైగా దేశాలలో సర్టిఫికేషన్ చేసి రైతులు యొక్క ఉత్పత్తులను అదనపు ధర పొందేలా చేయడం జరుగుతుందనిఅన్నారు. అదే విదంగా సర్టిఫికేషన్ చేయడం వలన ఇతర రాష్ట్రాలకు దేశాలకు ఎగుమతులు చేయడానికి ఆస్కారం కలుగుతుందని అన్నారు. అంతే కాకుండా ఆది తల్లి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లోని 563 మంది సభ్యులతో వారు పండించే పంటలకు సర్టిఫికేషన్ చేయడానికి అదనపు ధర పొందే విధంగా జట్టు సంస్థ సహకారంతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని, దీనివలన రైతులు యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుపరడమే కాకుండా పండిన పంటకు సరైన ధర లభించడం వలన అదనపు ఆదాయం పొందగలరని ఆయన సూచించారు. అదే విదంగా రాబోయే రోజుల్లో రైతులు పండించిన పంటలకు సర్టిఫికేషన్ చేసుకుని తమ ఉత్పత్తులను విక్రయించిన యెడల వినియోగదారులు పోటీపడి కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.శ్రమ లేకుండా, దళారులు బెడద లేకుండా, రైతులుకు ప్రత్యక్షంగా ఆదాయం అందుకోడానికి ఇదొక చక్కని అవకాశం లభిస్తుందని, అందుకు రైతులు కూడా వారి యొక్క ఉత్పత్తులను ఏ విధమైన రసాయనక ఎరువులు- పురుగు మందులు వాడుకుంటా సహజ సిద్ధంగా లభించే వనరులనులను ఉపయోగించుకుని పండించుకొని సర్టిఫికేషన్ చేసుకొని విక్రయించిన యెడల అదనపు ప్రయోజనం కలుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సబల్ ప్రాజెక్టు రాష్ట్ర అధికారి పి.వినూత్న , సభ్యులు నేపా, శ్రీధర్, రోజా చంద్ జట్టు కో డైరెక్టర్, ఏపీసీఎన్ఎఫ్ ఎం.ఎం.ఎల్ గణేష్ శరత్చంద్ర, గొల్లు మురళీ మోహన్, జీవ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. ప్రబోధ్, అధితల్లి సీఈఓ పెకాపు మురళీ, డైరెక్టర్లు సీతారాం, ప్రసాద్, మిన్నా రావు, భీమా రావు, కొండబారిడి లాండ్ స్కేప్ కో ఆర్డినేటర్ మణికుమార్, మా తోట రైతులు పాల్గొన్నారు.

రోగుల,సహాయకుల దాహాన్ని తీర్చుట లక్ష్యం

కే.జీ.హెచ్.లో త్రాగే నీరు,మజ్జిగ,చలివేంద్రాలు

సూపరింటెండెంట్ డా.పి.శివానంద

విశాఖ దక్షిణం,పెన్ పవర్, మార్చి 25. :ప్రస్తుతము పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని కే.జి.హెచ్ కు వస్తున్న రోగుల సహాయకుల దాహాన్ని తీర్చుట కొరకు కే జి హెచ్ ఆవరణలో ఎక్కువ రద్దీగా ఉండే చోట్ల త్రాగే నీరు, మజ్జిగ ఇచ్చే చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్ డా.పి.శివానంద నిర్ణయించారు. దీనిలో భాగముగా మొదటిగా ఈరోజు కే జి హెచ్ డైట్ సెక్షన్ ఆవరణలో సూప రింటెండెంట్ గారి ఆద్వర్యం లో చలివేంద్రం ప్రా రంబించడం జరిగింది, సూపరింటెండెంట్ డా.పి. శివానంద ఈ చలి వేంద్రం ను ప్రారంబించి రోగు ల సహాయకులకు అందరికి మజ్జిగ ను గ్లాసుల లో వేసి ఇవ్వడము జరిగింది. మిగతా చోట్ల మరిన్ని చలివేంద్రాలు ఒకటి రెండు రోజుల్లో ప్రారంబిస్తామని తెలియజేయడము అయినది.

ఈ కార్యక్రమం లో డిప్యూటీ సూపరింటెండెంట్ డా.జి. వాసవి లత, డిప్యూటీ సి. యస్. ఆర్. యం ఓ. డా.జి.మెహర్ కుమార్, ఆర్.ఎం.ఓ. డా.ఎ. రాజేష్, నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి సి. హెచ్. పద్మావతి, మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

టి ఎన్ టి యు సి కార్మిక సంఘం నాయుకులని ఘనంగా సత్కరం చేసిన :స్టీల్ టీ ఎన్ టి యు సి

గాజువాక : పెన్ పవర్ ,మార్చి 25 :సుదీర్ఘ 36సం లు విశాఖ ఉక్కు ప్రగతి కోసం టీ ఎన్ టి యూ సి యూనియన్ కోసం ఎనలేని కృషి చేసి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేస్తున్న రాష్ట్ర టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్ బాబు స్టీల్ టి ఎన్ టి యు సి కోశాధికారి పోట్ల శ్రీను లను ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి మాటలు ఆడుతూ యూనియన్ బలోపేతం కోసం తెలుగుదేశం పార్టీ కోసం చేసిన సేవలు కొనియాడారు అలాగే అమ్మ ట్రస్ట్ పేరు తో స్వచ్ఛంద గా కొంతమంది పిల్లలు విద్య నేర్పిస్తూ అనేక సేవా కార్యక్రమాలు ను చేస్తూ నిత్యం ఏదో ఒక కార్యక్రమం చేస్తుంటారని హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సన్మాన గ్రహీతులు లెనిన్ బాబు ,శ్రీను మాటలు ఆడుతూ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ మాత్రమే చేశాము తప్ప టి ఎన్ టి ఎన్ టి యు సి బలోపేతం చేయడం లో ఎప్పుడు కూడా ముందే ఉంటాము అని అన్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షుడు గుమ్మడి నరేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో యూనియన్ ప్రతినిధులు

తురుబిల్లి శ్రీనువాస్ కొల్లి శివ నాగేశ్వరావు మండవ రఘు ప్రసాద్ మడగల జగదీష్ వియ్యపు కిరణ్ బడే చిన్నారావు విరామచనేనీ ప్రసాద్ వియ్యపు కొండబాబు నల్లమోతు లోకేష్ వియ్యపు అప్పలరాజు మధుసూదన్ కోన సోమినాయుడు పల్లా పెంటారావు చొప్ప వెంకట్ గండేపల్లి రాము మొల్లి దేవ కోన రమణ వీఎస్పీయూ యూనియన్ ప్రధాన కార్యదర్శి కాంద్రేగుల శ్రీనువాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

మిర్చి రైతులు గిట్టుబాటు ధర లేక ధర్నాలు

- 3 పేజి తరువాయి

చెందిన బీసీ యాదవ మహిళను పదవి నుంచి తొలగించాని తెలుగుదేశం ప్రయత్నిస్తోంది. విశా ఖనగరానికి ఒక బీసీ యాదవ మహిళ ప్రాతి ని ధ్యం వహించడం వారికి బహుశా ఇష్టం లేకపోవ చ్చు. కూటమి ప్రభుత్వంలో బలహీనవర్గాలకు చెందిన మహిళ పట్ల ఎలా వ్యవహరిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల సాంస్కృతిక కార్యక్రమాల్లో పైశాచిక ఆనందాన్ని పొందారు. ఒకరిని కించపరిచేలా వ్యవహరిం చడం అభ్యంతరకరం. రాజకీయాల్లో గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలి. అన్ని సందర్భాలు ఒకేలా ఉండవని గుర్తించాలి. ఈ రకమైన సంస్కృతిని ప్రోత్సహించకూడదు. అక్కడే ఉన్న పెద్దలు వీటిపై అభ్యంతరం వ్యక్తం చేస్తే వారి హుందాత నం అందరికీ తెలిసేది.

ఈ సమావేశంలో మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ,మాజీ శాసన సభ్యులు తైనాల విజయకుమార్ పాల్గొన్నారు

అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.

డుంబ్రిగుడ,పెన్ పవర్,మార్చి 25: హైవే రోడ్డు నిర్మాణంకు తొలగించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మూడు రోడ్ల జంక్షన్ వద్ద ఏర్పాటు చేసి పునరుద్ధరించాలని వైసిపి మండల నాయకుడు , మాజీ ఎంపీటీసీ టి రాందాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విగ్రహాన్ని తొలగించి సుమారు ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు ఇప్పటివరకు పునరుద్ధరించకపోవడం విచారకరమన్నారు తక్షణమే విగ్రహ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

జాతర ప్రాంగణాన్ని పోలీస్ బందోబస్తు నిమిత్తం పరిశీలన.

గుమ్మలక్ష్మీపురం మార్చి 25, పెన్ పవర్: గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం లో మర్చి 25 తేదీ నుండి 29 తేది వరకు జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ ఉమా సహితి కైలాసనాథ స్వామి పంచమా రాత్రి యాత్ర మహెూత్సవ సందర్భంగా, మహెూత్సవ కార్యక్రమాలకు విచ్చేసి నటువంటి ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, మరియు వ్యక్తిగత భద్రత కల్పించేందుకు పూర్తి పోలీస్ బందోబస్తు ఏర్పాటు నిమిత్తం మంగళవారం నాడు సర్పంచ్ బొత్తాడ. గౌరీ శంకర్రావు ఆధ్వర్యంలో ఎల్విన్ పేట సబ్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్, మరియు ట్రైనింగ్ సబ్ ఇన్స్పెక్టర్ లు కలసి యాత్ర జరిగే ఆవరణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫిషింగ్ హార్బర్ లో గొడుగులు పంపిణీ

విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 25 :విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ అదేశాలు మేరకు ఫిషింగ్ హార్బార్ లో ఎండాకాలం సమిపిస్తున్న తరుణం లో చేపలు వ్యాపారం చేసుకుంటున్న మహిళకు గొడుగులు అందజేయ్యటం జరిగింది.ఎమ్మెల్యే వంశీకృష్ణ ఎల్లప్పుడు మత్స్యకారులుకు అండ గా ఉంటూ,నిరంతరం అందుబాటులోవుంటుం నందుకు పెద్ద ఎత్తున ప్రజలు హార్షం వ్యక్తం చేశా రు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయుకులు మద్దాల భాను.మత్స్యకరానాయుకులు గరికిన రవి మరి యు ప్రసాద్ పాల్గొన్నారు..

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్ధులు.



టెక్కలి, పెన్ పవర్, మార్చి 25:మంగళవారం విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో మా కలాం ఆదర్శ కోచింగ్ సెంటర్ నుండి ఉర్లపు.నాగచైతన్య, అడ్డాల.మనోహ డేనియల్, గౌడ్.వేదవ్యాస్ 5 వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు మా కలాం ఆదర్శ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బి.సురేష్ కుమార్, కో-డైరెక్టర్ పి.వై.నాయుడు ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

శారదా పీఠం అక్రమాలపై "సిట్" వేయాలి

- శారదా పీఠంలో అక్రమ నిర్మాణాలు కూల్చి వెయ్యాలి
- శారదా పీఠంలో విలువైన ఆస్తులు,డాక్యుమెం ట్లు తరలిపోకుండా
- పోలీసు లు తగిన బందోబస్తు ఏర్పాటు
- శారదా పీఠం పునాదులు కదులుతుండడం ప్రజా విజయం
- తెలుగు శక్తి చేసిన పోరాటాల ఫలితం ఇది
- పీఠం భూమి ఆక్రమణలో ఉందని పెందుర్తి తాసిల్దార్ అప్పట్లోనే ప్రకటన
- విషయం సున్నితమైనది కావడంతో ఉన్నతా ధికారుల ఆదేశాల కోసం నిరీక్షించారు
- ఎట్టకేలకు పీఠం మేనేజర్ కు ఆక్రమణల పై నోటీసులు జారీ
- శారదా పీఠం - వైయస్ జగన్ ప్రభుత్వం మధ్య క్విడ్ - ప్రో - కో
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖ దక్షిణం,పెన్ పవర్,మార్చి 25 :శారదా పీఠం పునాదులు కదులు తుండడం తెలుగు శక్తి చేసిన పోరాటల వల్లనే సాధ్యమైం దని, ఇది ప్రజల విజయమని.. తెలు గు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఇదే విషయ మై మంగళవారం ఉదయం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ యన మాట్లాడుతూ శారదా పీఠంలో అక్రమ నిర్మాణాలు కూల్చివెయ్యాలి తాము గతంలో శారదా పీఠం అక్రమాలపై పెందుర్తి తాసిల్దార్ తో పాటు జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశామ న్నారు. తాము చేసిన ఫిర్యాదుల ఫలితంగానే సర్వే నిర్వహించిన అనంతరం పెందుర్తి తాసిల్దా ర్ మీడియాతో మాట్లాడుతూ,శారదా పీఠంలో కొంతమేర భూమి ఆక్రమణలో ఉందని.. మీడి యాకు తెలియజేశారన్నారు. అయితే విషయం సున్నితమైనది కావడంతో పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని.. వారి ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని అప్పట్లోనే ప్రకటించారన్నా రు. ఇప్పుడు తాజాగా.శారదా పీఠంలో రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబరు 90లో మొత్తం 72 సెంట్ల స్థలం ఉండగా అందులో 22 సెంట్లు ఆక్రమణకు గురైందని పెందుర్తి తాసిల్దార్ ఆనం ద్ కుమార్ ప్రకటించారన్నారు.ఆక్రమిత స్థలంలో ఉన్న నిర్మాణాలను ఎందుకు తొలగించకూడదో సమాధానం చెప్పాలని.శారదా పీఠం మేనేజర్ కు నోటీసు జారీ చేశారన్నారు.ఒకవేళ తగిన సంజాయిషీ ఇవ్వని పక్షం లో ఆక్రమణలను తొలగించడంతో పాటు అక్రమిత స్థలంలో ఉన్న ఆస్తులను జప్తు చేస్తామని ఆ నోటీసులో ఎంఆ ర్ఓ పేర్కొన్నారని స్పష్టం చేశారు. ఈ నేపథ్యం లో శారదా పీఠంలో విలువైన ఆస్తులు, డాక్యు మెంట్లు తరలిపోకుండా ఉండేందుకు పోలీసు లు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎటువంటి గుర్తింపు లేని శారదా పీఠానికి అధిపతి అని చెప్పుకున్న స్వరూపనందకు.వైయస్ జగన్ ప్రభుత్వానికి మధ్య క్విడ్ ప్రో కో జరిగిందన్నారు. ఇదే క్రమంలో భీమిలిలో కారు చౌకగా ఎకరా లక్ష రూపాయలు చొప్పున. కోట్లాది రూపాయల విలువ చేసే భూములను వైయస్ జగన్ ప్రభు త్వం దారాదత్తం చేసిందన్నారు. అక్కడ ఆశ్ర మం నిర్మిస్తానని చెప్పిన స్వరూపనంద వాణిజ్య అవసరాల కోసం ఆ స్థలాన్ని ఉపయోగించే ప్ర యత్నం చేశారని బి.వి.రామ్ ప్రస్తావించారు. ఆ భూముల వ్యవహారంపై కూడా తాము ఫిర్యా దులు చేసామని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వైయస్ జగన్ ప్రభుత్వం శారదాపీఠం మధ్య జరిగిన అక్రమ కార్యక్రమాలకు సంబంధించి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని బి.వి.రామ్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విలేఖరుల సమావేశం లో తెలుగు దేశం పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి బోడేపూడి దొరబాబు, మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్యాం ప్రసాద్, లాడి కిషోర్ కుమార్, డాక్టర్ కే.సు రేష్, పీతల అప్పారావు, దువ్వి పరమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

వార్డ్ అభివృద్ధి కి మొదటి ప్రాధాన్యత

వార్డ్ లో జరుగుతున్నా అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి : బోండా

గాజువాక పెన్ పవర్ ,మార్చి 25 జి వి యం సి 87వ వార్డ్ పరిధి ఉడపలవీది మరియు రాజులవీధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా బోండా మాట్లాడుతూ గత నెలలో సుమారు 20 లక్షల రూపాయలతో శంకుస్థాపనలు జరిగాయని ఇప్పుడు పనులు ప్రారంభమైయాయని,ప్రజలు ఎప్పటినుంచో కాల్వలు , రోడ్లు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్య పరిస్కారం అవుతుందని, సంబంధిత కాంట్రాక్టర్ ను కలిసి పని నాణ్యతలో రాజీ పాడవొద్దని వార్డ్ అభివృద్ధికే తన మొదటి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సీనియర్ నాయకులు పావాడ రమణమూర్తి, వై. భాస్కరరావు, నాగరాజు, రాజులవీధి, ఉడపలవీధి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల ప్రజలకీ సాయంలో "వాసుపల్లి"కి సరిలేరె వ్వరు

- రంజాన్ ఖర్చులకు వాసుపల్లి రూ.5000 అందజేత

విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 25 :పేద ప్రజల కష్టమంటే ముందు వెనక చూడకుం డా సాయంమందించే మాజీ ఎమ్మెల్యే దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పేద ముస్లిం మహిళకు రంజాన్ ఖర్చులకు రూ. 5000 ఆర్థికసాయం చేశారు. ఆశీలమెట్ట కార్యా లయంలో సోమవారం ఉదయం తన సొంత నిధులతో రూ. 5వేల నగదును వైసిపి ముస్లిం మైనార్టీ నాయకుల సమక్షంలో షేక్ నజీర్ రెహ మాతునిషా జహీదా,షేక్ మహబూబ్బిలకు అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణే ష్కుమార్ మాట్లాడుతూ జగనన్న అధికారంలో ఉండి ఉంటే పేద ప్రజలకు అండగా ఉండేదన్నా రు. రంజాన్ వేడుకల్లో పేద ముస్లింల కోసం కూటమి ప్రభుత్వంలో కనీసం సంక్షేమ నిధులు కేటాయించలేని దుస్థితిలో ఉందన్నారు. దక్షిణం లో అత్యధికంగా ఉన్న ముస్లిం మైనారిటీలకు ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. అధికారం లోకి వచ్చి తొమ్మిది నెలలు గడవక ముందే చం ద్రబాబు పవన్ కళ్యాణ్ నేతల మధ్య చిచ్చు రేగిపోయిందన్నారు.సఖ్యత లేని కూటమి ప్రభు త్వంలో సంక్షేమ అభివృద్ధి నోచుకోని ప్రజలు విసుగుపోతున్నారని వెల్లడించారు. ప్రజలు జగన్ అన్న వైపే ఉన్నారని, వారి ఆశీస్సులతో మళ్ళీ అధికారంలోకి వైసిపి ప్రభుత్వం వస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో వైస్సార్సీపీ విశాఖ జిల్లా సెకరెటరీ గురజాపు రవి, సౌత్ మహిళా ప్రెసిడెంట్ వాసు పల్లి బంగారమ్మ , సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షకీల్, 30 వార్డ్ అధ్యక్షులు దశమంతులు మా ణిక్యాలరావు, 30వ వార్డ్ ఇన్చార్జ్ దశమంతులు చిన్ని ,పాత్రోజు అర్జున్ ప్రసాద్, వేణు,సాగర్, గంగళ రామరాజు, చింతకాయల వాసు, మహ మ్మద్ నాజిమ్, మహమ్మద్ జకీమ్,డా. మహ మ్మద్ ఖాసీం, మహమ్మద్ జాఫర్, మహమ్మద్ తలహా, మహమ్మద్ అనీస్, మహమ్మద్ అజీ జ్లాహ్, చేపల రాజు తదితరులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లుకు దూరంగా ఉంటే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు..

హృదయ్ సంస్థ రీసెర్చ్ డైరెక్టర్ కే.రవికుమార్.....

నాతవరం, పెన్ పవర్,(మార్చి 25): మంగళవారం స్థానిక నాతవరం బస్టాండ్ సెంటర్లో , హృదయ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో,నాన్ కమ్యూనికబుల్ డిసీస్ ఎన్ డిసిఎస్ మరియు మల్టీ లాంగ్ టర్మ్ కండిషన్స్ ఎంఎంటీసీ పై కళాజాత బృందం చే నాటకం వేయడం జరిగింది.ఈ నాటకం ద్వారా ప్రజల్లో మధుమేహం,అధిక రక్తపోటు గుండెజబ్బులు,క్యాన్సర్ మరియు కీళ్ల జబ్బుల పై నాటకం ద్వారా,పాటల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. హృదయ్ సంస్థ రీసెర్చ్ అసిస్టెంట్ కే రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజల్లో మధుమేహం అధిక రక్తపోటు వ్యాధులు అధికమయ్యాయి అన్నారు, దీనికి కారణం శారీర శ్రమకు లేకపోవటం సరైన ఆహారపు అలవాట్లు పాటించకపోవడం మరియు మద్యపానం,పొగాకు అధికంగా సేవించడం వల్ల ఈ వ్యాధులకు గురవుతున్నారని అన్నారు.మధుమేహం మరియు అధిక రక్తపోటులను క్రమబద్ధకరించకపోతే క్యాన్సర్ కిడ్నీ గుండె జబ్బులకు దారి తీస్తాయని అన్నారు.కనుక ప్రజలందరూ వీటిపై అవగాహన కల్పించుకొని సరైన ఆహారప అలవాట్లను పాటించితే,చెడు అలవాట్లకు దూరంగా ఉంటే ఆరోగ్యకరమైన జీవితంతో జీవించవచ్చని అన్నారు. మరియు ఈ కార్యక్రమ నిర్వాహకులైన శెట్టి గోపి మాట్లాడుతూ పిల్లల్లో మొదటి నుంచి మంచి ఆహారపు అలవాట్లు మంచి పద్ధతులు నేర్పించాలని, దాని ద్వారా ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మిస్తామని అన్నారు. విశాఖపట్నం కు చెందిన డేవిడ్ రాజు బృందం చే కళాజాత నిర్వహించారు మరియు ఈ కార్యక్రమంలో శివ మరి దివ్య తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని వివాహిత ఆత్మహత్య..



నాతవరం, పెన్ పవర్ (మార్చి 25): మంగళవారం ఎం, బి ,పట్నం గ్రామంలో. పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది దీనికి సంబంధించి నర్సీపట్నం రూరల్ సీఐ, ఎల్, రేవతమ్మ అందించినవివరాలు ఇలా ఉన్నాయి పల్లి వెంకటలక్ష్మి (30) జ్వరంతో బాధపడుతున్న తన కుమార్తెను కొట్టడంతో భర్త గోవిందు వెంకటలక్ష్మిని మందలించడంతో మనస్థాపానికి గురై కనికావేశంతో ఇంటి దగ్గర ఎవరు లేని సమయంలో పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని తన ఇంటి వెనుక భాగంలోకి వెళ్లి శరీరం పూర్తిగా కాలిపోవడంతో ఆమె మృతి చెందినదని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కు నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు నర్సీపట్నం రూరల్ సీఐ తెలిపారు.

దేశంలో మతోన్మాద శక్తుల కుయుక్తులను ఎదుర్కొనేందుకు

- తిరుపతి వేదికగా కానుందని అఖిల భారత
- యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)
- ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల లోగో ఆవిష్క రణ
- తిరుపతి లో జరిగే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు జయప్రదం చెయ్యండి.లి
- దేశంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి కల్పించాలి.
- ఎ.ఐ.వై ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు జె.వి. సత్యనారాయణ మూర్తి

విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 25 :అల్లిపురం రాజశేఖర్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాల యంలో ఏఐవైఎఫ్ జాతీయ 17వ మహాసభల లోగో ఎఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు కా ర్యదర్శి జె.వి సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో చదు వుకున్న చదువుకి ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత పెరుగుతుందని కానీ అవి ఏమి పట్టనట్టు పాలకులు వ్యవహరిస్తున్నారని కేవలం దేశ సంపదను ఆదాని,అంబానీ కి ఏవి ధం గా కట్టపెట్టాలి అనే ఆలోచన తప్ప కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ దేశప్రజల సమస్యలు అవసరం లేదని తెలిపారు. కులగణన పేరుతో మతాల మధ్య గొడవలు సృష్టించి నేటి పాలకు లు పబ్బం గడుపుకుంటున్నారని వాపోయారు. స్వాతంత్ర ఉద్యమంలో ఏ పాత్ర లేనటువంటి ఆర్ఎస్ఎస్ వాదులు యువతకు ఆదర్శవం తులు అనే విధంగా వ్యవహరిస్తున్నారని తెలి పారు. చిత్ర పరిశ్రమనుకాషాయ ముకలు చేతు ల్లో తీసుకొని చావా వంటి చిత్రాలతొ ఛత్రపతి శివాజీ, ఔరంగ జేబు వంటి చరిత్రలను తప్పుగా చిత్రీకరించి దేశ ప్రజల్లో ముస్లిములను శత్రువు లుగా చూపించిన ప్రయత్నం పట్ల ఆయన ఆగ్ర హం వ్యక్తం చేశారు. దేశ ప్రజల్లో నిత్యం విద్వేషా లను నింపుతూ యువత ఎదుర్కొంటున్న సమ స్యలపై ప్రశ్నించకుండా వారి దృష్టినీ మళ్లించి మరో వైపు దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తిరుప తిలో మే 15,16,17,17 జరగబోయే ఎ.ఐ.వై.ఎ ఫ్ జాతీయ మహాసభల్లో ఈ దేశంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై కార్యచరణ రూపొందించడం అలాగే దేశంలో మతోన్మాద శక్తుల కుయుక్తులను ఎదుర్కొనేందుకు తిరుప తి వేదికగా కానుందని అన్నారు. జరగబోయే జాతీయ మహాసభలకు యువత అధిక సంఖ్య లో పాల్గొవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై.రాంబాబు కె. అచ్యుతరావు జిల్లా ఉపాధ్యక్షులు యు.నాగరాజు,మధు, నాయకులు శ్రీను,అశోక్ శివ,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ యువజన అధ్యక్షులు జక్కంపూడి అధ్యక్షతన..



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం

ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 25 : ఆంధ్ర రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా అధ్యక్షతన, విశాఖ జిల్లా యూత్ ప్రెసిడెంట్ దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో మద్దిలపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ సభ్యులు అలాగే నియోజకవర్గ యూత్ ఇన్చార్జులు మరియు నాయకులతో పార్టీ బలోపేతానికి దిశ నిర్దిశ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విశాఖ జిల్లా యూత్ ప్రెసిడెంట్ దొడ్డి కిరణ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అడుగడుగున అందరు సమిష్టిగా కృషిచేసి, మన యువత అందరూ ఏకధాటిపై పోరాడి మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ముందుకు సాగించి, అలాగే ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలని ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. మనం ప్రజలతో మమేకమై అందుబాటులో ఉంటూ వాళ్ళ కష్టాలు తెలుసుకుంటూ సమస్య పరిష్కారానికి ముందుకు సాగాలని కోరారు. మన జగన్మోహన్ రెడ్డి ఏదైతే మన యువజన విభాగం పట్ల నమ్మకం ఉంచమన్నారు. దానికి తగ్గట్టు జగన్ ఆశయాలను మనం సమిష్టిగా నిలబెట్టాలని కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా విశాఖ యూత్ ప్రెసిడెంట్ దొడ్డి కిరణ్, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ అయిన జక్కంపూడి రాజాకి నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్లు మారపు పృథ్వీ రాజ్ శ్రీకాకుళం జిల్లా యూత్ మెంట స్వరూప్, సూరిబాబు పార్వతీపురం, వెంకటేష్ అనకాపల్లి గవాడ శేఖర్ అల్లూరి సీతారామ జిల్లా యూత్ ప్రెసిడెంట్ దొడ్డి కిరణ్ 66 వ వార్డ్ కార్పొరేటర్ మొహ్మద్ ఇమరన్ విశాఖ జిల్ల రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ మరియు సభ్యులు నాయకులు అందరి సమక్షంలో గజమాలతో సాలువ కప్పి, సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువజన నాయకులు పలువురు పాల్గొన్నారు.

మధురవాడ ప్రభుత్వ ఆసుపత్రి లో మెడికల్ సర్టిఫికెట్స్ కోసం డబ్బులు వసూలు

తక్షణం ఆపాలి సి.ఐ.టి.యు డిమాండ్

భీమిలి ,పెన్ పవర్, మార్చి 25 :మధురవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్సిసి వి ద్యార్థుల మెడికల్ సర్టిఫికెట్ నిమిత్తం మెడికల్ ఆఫీసర్స్ 200 నుండి 300 రూపాయలు డబ్బు లు డిమాండ్ చేయడానికి సిఐటియు మధురవా డ జోన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. చంద్రంపా లెం హైస్కూల్లో ఎన్సిసి క్యాంపుకు వెళ్లేందుకు విద్యార్థినులు మెడికల్ సర్టిఫికెట్ పెంచాల్సి ఉం టుంది. ఆ సర్టిఫికెట్ల నిమిత్తం స్వతంత్ర నగర్ ప్రభుత్వ యూపీహెచ్సీ, మధురవాడ ప్రభుత్వ ఆసుపత్రులకు విద్యార్థినులు వెళితే అక్కడి సి బ్బంది, మెడికల్ ఆఫీసర్స్ ప్రతి సర్టిఫికెట్ కు రెం డు వందల నుండి 300 రూపాయలు చెల్లిం చా లని డిమాండ్ చేశారు. ఈ డబ్బులతో ప్రభు త్వ ఆసుపత్రి నిర్వహణ ఖర్చులు చేస్తామని,క చ్చి తంగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ పద్ధతి ఆపాలని సి.ఐ.టి.యు మధురవాడ జోన్ కార్యదర్శి రాజ్ కుమార్ డి.ఎం.అండ్ హె చ్ ఓ దృష్టికి తీసుకువెళ్లారు. విద్యార్థులకు ఉ ఆచితంగా మెడికల్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని, పేద వాళ్లయిన విద్యార్థుల వద్ద డబ్బులు వసూలు చేయరాదని డిమాండ్ చేశారు.

మా గ్రామానికి రోడ్డు వేయించండి మహాప్రభో

అంజలి శనివారం గ్రామస్తుల వేడుకలు.

చింతపల్లి పెన్ పవర్ మార్చి 25 :మా గ్రామానికి రోడ్డు వేయించండి ఎమ్మెల్యే గారు అంటూ అంజలి శనివారం గ్రామస్తులు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ముందు మొరపెట్టుకున్నారు. మంగళవారం ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆ గ్రామంలో నెలకొన్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ తరుణంలో ఆయన తిరుగు ప్రయాణం అవుతుండగా అంజలి శనివారం గ్రామస్తులు ఆయనను అడ్డగించారు. ప్రభుత్వాలు మారుతున్నాయి ఎమ్మెల్యేలు మారుతున్నారు తప్ప తమ ఊరికి రోడ్డు రావడం లేదని ఆ గ్రామస్తులు ఆవేదనను వ్యక్తం చేశారు. తమ గ్రామానికి రోడ్డును వేయాలని, ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గ్రామస్తులు కోరారు. దీంతో ఎమ్మెల్యే విశ్వేశ్వరరావు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారి ఈఈ, డీఈ లతో మాట్లాడి ఆ గ్రామ ప్రజల సమక్షంలోనే రోడ్డును వెంటనే ప్రారంభించాలని కోరారు. రోడ్డు పనులను జాప్యం లేకుండా చూస్తానని దీనిపై ప్రత్యేక దృష్టి పనులు పూర్తి అయ్యేంతవరకు ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంగళరావు, స్థానిక సర్పంచ్ రాజబాబు, స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

డ్రోన్స్ తో పేకాట,కోడి పందాల ఆట కట్టు

- శివారు ప్రాంతాల్లో పేకాట,కోడి పందాలు ఆడు తున్న వారిపై డ్రోన్స్ తో నిఘా
- నేర నియంత్రణలో డ్రోన్స్ వినియోగిస్తున్న విజ యనగరం జిల్లా పోలీసులు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, మార్చి 25. :విజయనగరం పట్టణం హుకుంపేట శివార్లలో పేకాట ఆడుతున్న వారిపైన, పూసపాటిరేగ మండలం వెంపడాం గ్రామ శివార్లలో కోడి పందా లు ఆడుతున్న వారిపై డ్రోన్స్ సహాయంతో నిఘా పెట్టి, రైడ్ చేసి, పేకాట, కోడి పందాలు ఆడుతు న్న వారిని మార్చి 25 న అదుపులోకి తీసుకున్న ట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 25న తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - విజయనగరం ఎస్పీ పోలీసుల కు వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో 2 వ పట్టణ సి.ఐ టి.శ్రీనివాసరావు మరియు సిబ్బం ది హుకుంపేట శివార్లలో పార్కింగు చేసిన లారీ లో పేకాట ఆడుతున్న వారిపైకి డ్రోన్ ను వంపి, శివారు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లుగానిర్ధారించుకొని, వారిపై రైడ్ చేసి, పేకాట ఆడుతూ పారిపోతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.12,600/-ల నగదు,ఆరు సెల్ ఫోన్లు ను స్వాధీనం చేసుకున్నట్లుగా జిల్లా ఎస్పీ వకు ల్ జిందల్ తెలిపారు.అదే విధంగా పూసపాటి రేగ మండలం వెంపడాం గ్రామ శివార్లలో కోడి పందాలు నిర్వహిస్తున్నట్లుగా ఎస్పీ పోలీసులకు వచ్చిన సమాచారంతో వారిపైకి డ్రోన్ పంపి,సు దూర ప్రాంతంలో కోడి పందాలు నిర్వహిస్తున్న ట్లుగా నిర్ధారించుకొని, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, పూసపాటిరేగ ఎస్.ఐ.ఐ.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది రైడ్ చేసి, కోడి పందాలు ఆడుతూ, పారిపోతున్న ముగ్గురి ని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ 15,600/- ల నగదు, రెండు కోడి పుంజుల ను స్వాధీనం చేసుకున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.నేర నియంత్రణలోను,శివారు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాల నియంత్ర ణకు డ్రోన్స్ తో వినియోగిస్తున్నామని,పట్టణ, గ్రా మ శివారు ప్రాంతాలపై డ్రోన్స్ సహాయంతో ని ఘా పెడుతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఐసిడిఎస్ సిడిపిఓ ఎం వరహాలమ్మ.

ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 25.మండలం పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు-2, మినీ అంగన్వాడీ కార్యకర్తలు-3, ఆయాలు - 3, పీఎం జనమన్ స్కీంలో కొత్తగా మంజురైన అంగన్వాడీ కేంద్రాల్లో ఆయాలు 3 పోస్టుల భర్తీకి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీవో ఎం. వరహాలమ్మ మంగళవారం తెలిపారు. పోస్టుల వివరాలు అంగన్వాడి కార్యకర్తలు - జోడిగుమ్మా, మద్దులబంధ. మినీ అంగన్వాడి కార్యకర్త తలబిరాడ, రాంపుట్టు, కోర్రాయిపుట్టు. అంగన్వాడి సహాయకురాలు - పట్నపడలపుట్టు, దేగలపుట్టు, గాజులబంద. పీఎం జన్మన్ పథకం కింద కొత్తగా మంజూరయిన అంగన్వాడి సహాయకురాలుగా ఏడుకొండల బంధ, బంగారుపల్లి, వల్లయిబిరు (మల్లిపొదరు) అంగన్వాడి కేంద్రాల నుండి అర్హులైన మహిళా అభ్యర్థులు ఈనెల 26 నుంచి వచ్చే నెల 10లోగా ముంచంగిపుట్టు ఐసీడీఎస్ కార్యాలలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆస్తిపన్ను చెల్లింపు పై 50 శాతం వడ్డీ మాఫీ

- ఆస్తి పన్ను చెల్లించి 50 శాతం వడ్డీ పై రాయితీని పొందండి .
- జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్.

స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 25 :మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధి లోని గృహ యజమానులకు/ ఆస్తిపన్ను చెల్లింపుదారులకు ముఖ్య విజ్ఞప్తి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్తిపన్ను చెల్లింపు పై 50 శాతం వడ్డీ మాఫీ చేస్తూ జి.ఓ.యం.యస్. నెం. 46 ఎం.ఏ. %డ% యు.డి. (సి2) డిపార్టుమెంటు, మార్చి 25 తేది న ఉత్తర్వులు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎంఎన్ హరింధిర ప్రసాద్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి, జి.వి.యం.సి. కి చెల్లించవలసిన ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్నుల బకాయిలు మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అనగా 2024-25 సంవత్సరంనకు చెల్లించవలసినవి, మార్చి 31తేది లోగా ఒకే మొత్తముగా చెల్లించిన యెడల వాటిపై విధించ బడిన వడ్డీనందు 50 శాతం మినహాయింపును పొందవచ్చును అన్నారు విశాఖ నగర పరిధిలో ని గృహ యజమానులు/ ఆస్తిపన్ను చెల్లింపు దారులు ప్రభుత్వం కల్పించిన ఈ సదావకాశం వినియోగించుకొని జి.వి.యం.సి.కి చెల్లించవ లసిన ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్నుల బకాయిలు వెంటనే చెల్లించి, 50 శాతం వడ్డీ రాయితీని పొందవలసినదిగా కోరడమైనదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.ఈ సదావకాశం మార్చి 31 తేది వరకు మాత్రమేనని తెలియ జేశారు.నగర ప్రజలు సౌకర్యార్థం, ప్రతీ వార్డు సచివాలయ పరిధిలోని ప్రతీ గృహ ఇంటి య జమానిని వారి గృహము వద్దనే వార్డు సచివా లయ కార్యదర్శి వచ్చినప్పుడు / సంప్రదించిన ప్పుడు వారి యొక్క ఆస్తిపన్ను బకాయిలను డెబిట్ / క్రెడిట్ కార్డ్ లేదా యు.పి.ఐ. ద్వారా గాని చెల్లింపులు జరుపవచ్చునన్నారు. మరి యు ఈ దిగువ బ్యాంకులు మరియు జి.వి. యం.సి ప్రధాన కార్యాలయం అలాగే అన్ని జోనల్ కార్యాలయాల్లో సౌకర్యం కేంద్రముల వద్ద ఆస్తిపన్ను చెల్లింపుదారులు తమ పన్ను బకాయిలను పని వేళల్లో చెల్లించవచ్చునని తెలిపారు. ఐడిబిఐ-సిరిపురం బ్యాంక్ బ్రాంచ్

ఐ.సి.ఐ.సి.ఐ.-ద్వారకానగర్ బ్రాంచ్.పంజాబ్ నేషనల్ బ్యాంకు-మధురవాడ బ్రాంచ్.యాక్సిస్ బ్యాంకు-రామ్ నగర్ బ్రాంచ్. పనివేళలో అలాగేజి.వి.యంసి. ప్రధాన కార్యాలయము మరియు మార్చి 31 తేది వరకు ఆదివారం మరియు అన్ని జోనల్ కార్యాలయములలో గల సౌకర్యం కేంద్రములు. సాధారణ సెలవు దినములలో కూడా ఉదయం గం.8.00 లనుండి సాయంత్రం గం.8.00 ల వరకు పనిచేయబడునని అన్నారు.

నగరములోని గృహ / ఇంటి యజమానులు జి.వి.యం.సి.కి చెల్లించ వలసిన ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్ను చెల్లింపు దారులు ఈ సదావ కాశమును వినియోగించుకొని మార్చి 31 తేది లోగా చెల్లించి వడ్డీ రాయితీని పొంది నగర అభి వృద్ధిలో కార్పొరేషన్ కు చేయూతనందించ వల సినదిగా జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

పోలీసులకు ఉగాది పురస్కారాలు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 25 : ఉగాది పండుగను పురస్కరించుకుని, అనకాపల్లి జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతిభావంతమైన పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పతకాలు అందుకున్న పోలీసు అధికారులను అభినందిస్తూ వారి సేవలను ప్రశంసించారు. జిల్లా పోలీసుశాఖలోని వివిధ విభాగాల్లో విశేష సేవలందించిన 8 మంది పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకం మరియు సేవా పతకాలు ప్రకటించింది. జిల్లా పోలీసు విభాగం పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, క్రింది అధికారులకు ఈ గౌరవాన్ని అందజేసింది:

ఉత్తమ సేవా పతకం అందుకున్న పోలీసు అధికారి:

1. బి.శ్రీనివాసరావు - ఏఎస్ఐ, అనకాపల్లి స్పెషల్ బ్రాంచ్

సేవా పతకాలు అందుకున్న పోలీసు అధికారులు:

2. ఎల్.మన్మధరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఆర్మ్డ్ రిజర్వు
3. కె.భోజరాజు, ఏఆర్ఎస్ఐ, ఆర్మ్డ్ రిజర్వు
4. కె.జె.ఐ.జి.ప్రదీప్ కుమార్, ఏఎస్ఐ, అనకాపల్లి సిసిఎస్ పోలీస్ స్టేషన్
5. పి.సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్, అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్
6. వై.ఆనందరావు, హెడ్ కానిస్టేబుల్, ఏ.ఆర్
7. ఈ.తవిటి నాయుడు, కానిస్టేబుల్, ఏ.ఆర్
8. ఆర్.రమణ కానిస్టేబుల్, నర్సీపట్నం రూరల్

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ..ఈ గౌరవప్రదమైన పురస్కారాలు అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠను రాష్ట్ర స్థాయిలో మరింత ఉన్నతంగా నిలిపాయి. పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్కరూ ఇదే కర్తవ్యపరమైన జోష్తో పని చేసి, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలను అందించాలని పేర్కొన్నారు. పోలీసు శాఖలో నిరంతరం నిబద్ధతతో పని చేస్తున్న ప్రతి పోలీసు అధికారికి ఇది ప్రేరణగా మారుతుందని, భవిష్యత్తులో మరింత మంది ఉత్తమ సేవలందించి పురస్కారాలు అందుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

రియల్ లైట్ బైబిల్ కాలేజీ ప్రారంభోత్సవం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 25 : జీవీఎంసీ 57వ వార్డ్, ఐటిఐ జ్జంక్షన్, రియల్ లైట్ బైబిల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెథకం శెట్టి గణబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 90 మంది అంధులు, వికలాంగులు, ఉపకరణనాలకు నిత్యావసర వస్తువులు ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ డేవిడ్ ఫిన్నే మరియు పెంటకోట అజయ్ బాబు, కుట్టా కార్తీక్ పాల్గొన్నారు.

పన్నులు మార్చి 31లోపు మొత్తంగా చెల్లించినట్లయితే 50 శాతం వడ్డీ మాఫీ

వేపగుంట, పెన్ పవర్, మార్చి 25 : ఇంటి పన్ను మరియు ఖాళీ స్ధలం పన్నుల బకాయిలను మార్చి 31 లోపు ఏక మొత్తంగా చెల్లించినట్లయితే ఇంటిపన్ను మరియు ఖాళీ స్ధలం పన్నులకు గల అపరాధ రుసుము(వడ్డీ) పై ప్రభుత్వం వారు 50 శాతం వడ్డీ మాఫీ (రాయితీ) ఇస్తామని, జోనైట్, వేపగుంట, జోనల్ కార్యాలయం, జోనల్ కమిషనర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్.సి. నెం.456/2023/ఎ1/జోన్ 8, జోనల్ కమీషనర్ వారి కార్యాలయం, 2025 మార్చి 25న మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ, పెందుర్తి జోన్, విశాఖపట్నంలోని ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా ప్రస్తుత ఆర్ధిక సంవత్సరం 2024-25 మార్చి-31తో ముగియుచున్నందున ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు నగరపాలక సంస్ధకు చెల్లించవలసిన, అలాగే ఆస్తి పన్ను వడ్డీతో ఇదివరలో చెల్లించినట్లయితే చెల్లించిన వడ్డీపై 50 శాతం వడ్డీ మాఫీ, తదుపరి ఆర్ధిక సంవత్సరము 2025-26 నందు సర్దుబాటు చేయబడునని తెలియజేయుచున్నాము.

సదరు పన్నులు చెల్లింపు విషయమై ప్రజల సౌకర్యార్ధమై మహా విశాఖపట్నం, జోన్ 8, వేపగుంట కార్యాలయం నందు గల సౌకర్యం సెంటర్ మార్చి నెల మొత్తము సెలవు దినములలో కూడా తెరవబడునని తెలియజేయడమైనది. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలములో పన్ను బకాయిలు చెల్లించవలసినదిగా కోరడమైనది.

అమ్మవారు ఉత్సవాలకు పాడేరు ఎమ్మెల్యే

అంజి శనివారం గ్రామంలో

అమ్మవారి జాతర ఉత్సవా లు

చింతపల్లి పెన్ పవర్ మార్చి 25:-చింతపల్లి మండలం అంజలి శనివారం గ్రామంలో వెలిసిన శ్రీ బోడకొండమ్మ గంగాలమ్మ ఎర్ర కొండమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు సందర్భంగా గ్రామస్తులు ఆహ్వానం మేరకు పాడేరు శాసనసభ్యులు అల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర్ రాజు పాల్గొన్నారు గ్రామములో పెద్దలు మహిళలు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికి గ్రామంలో కొలువుదిరిన అమ్మవారి ప్రత్యేక పూజలు పూజలో పాల్గొని దర్శించుకున్నారు ఈ ఉత్సవమునకు ఎమ్మెల్యే దేవుని భక్తితో గ్రామస్తులకు నగదు విరాళం అందజేశారు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన చుట్టాలు బంధువులు భక్తులకు అందరికీ శాసనసభ్యులు ఆప్యాయంగా పలకరించి యువకులతో క్రీడలు ఆడుతూ అందరితో సరదాగా ఉత్సవాలు ఆకట్టుకున్నారు

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు స్థానిక సర్పంచ్ పెట్ల రాజబాబు ఎక్స్ ఎంపిటిసి లోచల భవాని కీముడు లక్ష్మణరావు కిముడు చిన్న లక్ష్మణరావు సాగిన సింహాసనం లకే గణపతరావు లకే కళ్యాణ్ లకే అశోక్ కుమార్ కిమ్ముడు రామకృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు

నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

సీతానగరం, పెన్ పవర్, మార్చి25:సీతానగరం మండలంలోని మిర్తిపాడు గ్రామంలో పల్లెబాట కార్యక్రమానికి నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ కూటమి నేతలతో కలిసి ప్రతి ఇంటిని టచ్ చేస్తూ వారి సమస్యలుతెలుసుకుంటూ పాదయాత్రగా సాగారు. అలాగే గ్రామంలో జనవాణిని నిర్వహించి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించారు.కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరించారు. కొన్ని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. పెద్ద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవిద్య, వైద్యం, వ్యవసాయం, తదితర అన్ని రంగాల్లోనూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు గడచిన 10 నెలల్లో తీసుకువచ్చామని అలాగే ఐటిఐ కళాశాల, అలాగే డిగ్రీ కళాశాలలు, రహదారుల నిర్మాణం, ఇలా అనేక సౌకర్యాల కల్పనకు అడుగులు వేయడం జరిగిందన్నారు. రైతాంగానికి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించడానికి ఎత్తిపోతల పథకాల ప్రక్షాళనకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో రక్షిత మంచినీటిని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేనతెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోకో పంటకు మద్దతు ధర ప్రకటించాలి

తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 25:కోకో పంటకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భోళ్ళ వెంకట సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబూరావు కోరారు. తాడేపల్లిగూడెం మండలంలోని పలు గ్రామాల నుండి కోకో రైతులు బోళ్ళవెంకట సుబ్బారావు నాయకత్వంలో తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు . అక్కడ ధర్నా చేసి తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఆర్డీవో కార్యాలయంలోనూ కూడా కోకో రైతుల సమస్యలపై మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు బోళ్ళు వెంకట సుబ్బారావు, చింతకాయల బాబూరావు మాట్లాడుతూ కోకో గింజల ధర రోజు రోజుకీ పడిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. గత సీజన్లో కిలో అంతర్జాతీయ మార్కెట్ రేటు ప్రకారం 1000 నుండి 1100 రూపాయలు వరకు కంపెనీలు కొనుగోలు చేశాయని, ఈ సీజన్లో సగానికి పైగా ధర పడగొట్టి కంపెనీలు అడుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని అంతర్జాతీయ మార్కెట్లో ధరకు అనుగుణంగా కోకో పంటకు మద్దతు ధర అందే విధంగా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని వారు కోరారు. పామాయిల్ పంటకు ప్రభుత్వం విధించినట్టుగా కోకో గింజలు శుద్ధి, తయారీ సంస్థను స్థాపించాలని కోకో పంటకు మద్దతు ధర ప్రకటించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు చర్ల పుల్లారెడ్డి ,ఆంధ్ర ప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎలమాటి విశ్వేశ్వరరావు, పోలిన సత్యనారాయణ, ఆకలపాటి అప్పారావు, నీరుకొండ సుబ్బారావు, గొల్లపూడి సుబ్బారావు, పెల్లి శెట్టి సోమరాజు, నల్లూరి శ్రీనివాసరావు, గంగమని బుల్లి వెంకయ్య, కొడవటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ గడి బాపనమ్మ తల్లి జాతర మహోత్సవాలు

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే శిరీష దేవి దంపతులు

గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ,మార్చి 25 : రంపచోడవరం మండలం సీతపల్లి మాతృశ్రీశ్రీశ్రీగడిబాపనమ్మ అమ్మవారి జాతర మహోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి . ఈ సందర్భంగా అమ్మవారికి మహా కుంభం కార్యక్రమం, గ్రామ ప్రజలు అమ్మవారికి ఘనంగా సారె సమర్పించారు. ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారికి ఉయ్యాల సేవ నిర్వహించారు. ఆలయ అర్చకులు బత్తిన రామకోటేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ శాసనసభ్యులు మిరియాల శిరీష, విజయభాస్కర్ దంపతులు అమ్మవారి కి పట్టు వస్త్రాలు సమర్పించారు. జాతర మహోత్సవాలు ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ,ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.ఆలయకార్యనిర్వహణాధికారి

గండేపల్లిసత్య రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విశ్వహిందూ పరిషత్ కార్యవర్గసభ్యులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో భక్తులు, పాల్గొని తీర్ధ ప్రసాదములు స్వీకరించారు.

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరణ

గంగవరం, పెన్ పవర్, మార్చి 25: మండలంలోని కొత్తాడలో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయలో ప్రవేశాలకు మార్చి 22 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనున్నట్టు విద్యాలయం ప్రత్యేక అధికారిని పద్మావతి తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తులు మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ (బడి మానేసిన వారు) పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ,లిమైనారిటీ, బీపీఎల్ పరిధిలోని బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా మెసేజ్ వస్తుందన్నారు. మరిన్ని వివరాలకు కొత్తాడలోని కస్తూరిబా బాలిక విద్యాలయంలో సంప్రదించాలన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ ప్రచార యాత్ర ప్రారంభం

తాడేపల్లిగూడెం, పెన్ పవర్,మార్చి 25:

రాజ్యాంగ పరిరక్షణ ప్రచార యాత్ర ను తాడేపల్లిగూడెంలో మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ప్రారంభించారు. రాజ్యాంగ లక్ష్యాలు నెరవేర్చడానికి, ప్రజాస్వామ్య మనుగడకు, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రియల్ 14వ తేదీ అంబేద్కర్ జయంతి వరకు ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. తాలూకా ఆఫీసు సెంటర్లో లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగ పరిరక్షణ ప్రచారయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ మోడీ పాలనలో ప్రజాస్వామ్యం మంటకలిసిపోతోందని అన్నారు . మోడీ పరివారం రాజ్యాంగపై దాడి చేస్తున్నారని, లౌకిక వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని, రాజ్యాంగం అమలు ప్రశ్నార్ధకంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రిభాషా సూత్రం పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై హిందీ భాషను రుద్దుతున్నారని, మరో పక్క ప్రాంతాల మధ్య, మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని కోనాల విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తూ కార్పోరేట్ వర్గాలకు మేలు చేస్తున్నారని తెలిపారు. మణిపూర్ లో గృహ దహనాలు, హత్యలు, మహిళలను వివస్త్రలను చేసి ఊరేగిస్తున్న అమానవీయ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయ న్నారు. పాలకుల అరాచకాలను ప్రశ్నిస్తున్న జర్నలిస్టు గౌరీ లంకేష్, దబోల్కర్, గోవింద పన్సారే, కల్బుర్గి వంటి ప్రజాస్వామ్యవాదులను హత్యలు చేస్తున్నారని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్లు పేరుతో కార్మికుల హక్కులు కాలరాస్తున్నారని వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని భీమారావు అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాం ప్రసాద్, తాడేపల్లిగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శి మండల నాగేశ్వరావు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎన్. నాగలక్ష్మి, వడ్డాది మేరీ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మెరిపో జాన్ రాజు, జగ్గు సీత, తానేటి శేఖర్, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు దండు శ్రీనివాసరాజు నాయకత్వం వహించారు.

పిల్లలను క్రమశిక్షణ తో పెంచాలి.

రంగంపేట,పెన్ పవర్ ,మార్చి 25 : చిన్నతనం నుంచి క్రమశిక్షణతో పిల్లలను పెంచి సమాజానికి ఉత్తమ పౌరులను అందించాలని అటువంటి క్రమశిక్షణకు మారుపేరైన శ్రీ భారతి పాఠశాల యాజమాన్యానికి అభినందనలు అని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యదర్శి జి శై లజ వల్లి అన్నారు.
మంగళ వారం స్థానిక శ్రీ భారతి యూపీ స్కూలులో పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ .ఉమామణి అధ్యక్షతన జరిగిన చిన్నారుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించిన నాటికను ప్రత్యేకంగా అభినందించి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని అందరికీ సూచించారు. మరొక ముఖ్య అతిథి రంగంపేట ఎస్ ఐ తోట కృష్ణ సాయి మాట్లాడుతూ విద్యతో పాటు విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీ భారతి అంటే సరస్వతి నిలయం అని ఇక్కడ చదువుతున్న విద్యార్థులు అందరూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకోవాలని చిన్నారులను ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి . పాఠశాల విద్యార్థులు,వారి తల్లితండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్పంచ్ రాజామణి సేవలు అమోఘం...

- రాజమణిని సత్కరించిన ఏనుగులగూడెం గ్రామస్తులు...



దేవీపట్నం,పెన్ పవర్,మార్చ్25:తమ గ్రామాల్లో త్రాగునీరు గ్రామ దేవత ఆలయ అభివృద్ధి పనులు గ్రామపంచాయతీ నిధులతో చేయించడంతో దేవీపట్నం పంచాయతీ ఏనుగుల గూడెం గ్రామస్తులు మంగళవారం దేవీపట్నం సర్పంచ్ రాజామణి ని పూలదండ శాలువాతో ఘనంగా సత్కరించారు.చీర రవిక ఆమెకు అందజేశారు.గ్రామస్తులు మాట్లాడుతూ 2018-19 సంవత్సరంలో సొంత గ్రామాలను వదిలి పునరాస కాలనీ ఇందుకూరు వన్ వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ త్రాగునీటికి ఇబ్బంది పడే వాళ్ళమని ఆ సమస్య సర్పంచ్ తీర్చడమే కాకుండా మా గ్రామాల్లో ఉన్న గ్రామదేవత తోటపల్లిఅమ్మ వారు ఆలయ అభివృద్ధి పనులు చేశారని మా గ్రామానికి మరిన్ని అభివృద్ధి పనులు చేయాలని కోరారు.సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి పనులు పంచాయతీ పాలక వర్గ సభ్యులంత కలిసి తీర్మానం చేసి పనులు చేస్తున్నామని అన్నారు.సర్పంచ్ రాజామణి అందిస్తున్న సేవలను పొందిన గ్రామస్తులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

రేపు మండపేట పుర కార్యలయం లో. ఎమ్మెల్యే ప్రజా దర్బార్. వేగుళ్ళ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కార వేదిక.

మండపేట. పెన్ పవర్. మార్చ్25:పట్టణ,రూరల్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. ఈ నెల 26 బుదవారం ఉదయం 10 గంటల నుండి ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.
మండపేట మున్సిపల్ కార్యాలయంలో వున్న ఎమ్మెల్యే చాంబర్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. మండపేట పట్టణం మండపేట మండల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే వేగుళ్ళ కు కృతజ్ఞతలు తెలిపిన మండపేట మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం.

మండపేట. పెన్ పవర్. మార్చ్ 25 :మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం సభ్యులు మంగళవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. తమపై నమ్మకంతో మార్కెట్ కమిటీ సభ్యులు గా నియమించినందుకు వేగుళ్ళకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే వేగుళ్ళను వారంతా దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా చింతపల్లి రామకృష్ణ, వైస్ చైర్మన్ గా మోటుపల్లి బాపిరాజు, డైరెక్టర్ లు గా చిర్ల రామచంద్రారెడ్డి, చోడె పాపారావు, బొబ్బా సుకన్య, ఒబిలినేని మున్ని ప్రియాంక, బోణం సత్యవేణి, పిల్లా లోకపావణి, మేడింటి సూర్యప్రకాశరావు, రాయి వీర్రాజు, నామాల చంద్రకళ, ఆంద్ర దేవి, మాసగిరి బుల్లెమ్మ, మత్తాల మధుసూధనరావు, పెందుర్తి రామలక్ష్మి లను నియమించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ, వార్డు కూటమి నాయకులు, కార్యకర్తలు, శెట్టిబలిజ సంఘం నాయకులు, తదితర్లు పాల్గొన్నారు.

శ్రీకృష్ణుని ఆలయ నిర్మాణానికి కంబాల లక్ష రూపాయలు విరాళం

గోకవరం, పెన్ పవర్,మార్చి 25: కోరుకొండ మండలం కోటి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ ఆలయం స్లాబ్ నిర్మాణానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. కోటి గ్రామస్థురాలు ఉల్లి వీరభవాని ఆలయ నిర్మాణానికి ఆరు సెంట్లు స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. ఆ స్థలంలో శ్రీకృష్ణ ఆలయం నిర్మించడానికి గ్రామ మహిళా భక్తులు పూనుకున్నారు. స్లాబ్ నిర్మాణానికి సహాయం చేయాలని మహిళ భక్తులు కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి కోరారు. స్పందించిన అయన లక్ష రూపాయలు చెక్కును గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, నాయకులు వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరు జగన్నాథరావు శర్మ, దాసరి దర్మ రాజు, బత్తుల నానాజీ, నాగ రమేష్, వీరాజలి, కమిటీ సభ్యులు అడపా కుమారి, గానశాల ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరణ

గంగవరం, పెన్ పవర్, మార్చి 25: మండలంలోని కొత్తాడలో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయలో ప్రవేశాలకు మార్చి 22 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు విద్యాలయం ప్రత్యేక అధికారిని పద్మావతి తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తులు మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 వరకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.
అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ (బడి మానేసిన వారు) పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ,లిమైనారిటీ, బీపీఎల్ పరిధిలోని బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా మెసేజ్ వస్తుందన్నారు. మరిన్ని వివరాలకు కొత్తాడలోని కస్తూరిబా బాలిక విద్యాలయంలో సంప్రదించాలన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ ప్రచార యాత్ర ప్రారంభం

తాడేపల్లిగూడెం, పెన్ పవర్,మార్చి 25:
రాజ్యాంగ పరిరక్షణ ప్రచార యాత్ర ను తాడేపల్లిగూడెంలో మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ప్రారంభించారు. రాజ్యాంగ లక్ష్యాలు నెరవేర్చుడానికి, ప్రజాస్వామ్య మనుగడకు, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రియల్ 14వ తేదీ అంబేద్కర్ జయంతి వరకు ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. తాలూకా ఆఫీసు సెంటర్లో లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగ పరిరక్షణ ప్రచారయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ మోడీ పాలనలో ప్రజాస్వామ్యం మంటకలిసిపోతోందని అన్నారు . మోడీ పరివారం రాజ్యాంగపై దాడి చేస్తున్నారని, లౌకిక వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని, రాజ్యాంగం అమలు ప్రశ్నార్థకంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రిభాషా సూత్రం పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై హిందీ భాషను రుద్దుతున్నారని, మరో పక్క ప్రాంతాల మధ్య, మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని కోనాల విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తూ కార్పోరేట్ వర్గాలకు మేలు చేస్తున్నారని తెలిపారు. మణిపూర్ లో గృహ దహనాలు, హత్యలు, మహిళలను వివస్త్రలను చేసి ఊరేగిస్తున్న అమానవీయ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయ న్నారు. పాలకుల అరాచకాలను ప్రశ్నిస్తున్న జర్నలిస్టు గౌరీ లంకేష్, దబోల్కర్, గోవింద పన్సారే, కల్బుర్గి వంటి ప్రజాస్వామ్యవాదులను హత్యలు చేస్తున్నారని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్ల పేరుతో కార్మికుల హక్కులు కాలరాస్తున్నారని వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని భీమారావు అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాం ప్రసాద్, తాడేపల్లిగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శి మండల నాగేశ్వరావు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎన్. నాగలక్ష్మి, వడ్డాది మేరీ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మెరిపో జాన్ రాజు, జగ్గు సీత, తానేటి శేఖర్, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు దండు శ్రీనివాసరాజు నాయకత్వం వహించారు.

నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

సీతానగరం, పెన్ పవర్, మార్చి25:సీతానగరం మండలంలోని మిర్తిపాడు గ్రామంలో పల్లెబాట కార్యక్రమానికి నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ కూటమి నేతలతో కలిసి ప్రతి ఇంటిని టచ్ చేస్తూ వారి సమస్యలుతెలుసుకుంటూ పాదయాత్రగా సాగారు. అలాగే గ్రామంలో జనవాణిని నిర్వహించి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులతో
చర్చించారు.కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరించారు. కొన్ని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. పెద్ద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవిద్య, వైద్యం, వ్యవసాయం, తదితర అన్ని రంగాల్లోనూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు గడచిన 10 నెలల్లో తీసుకువచ్చామని అలాగే ఐటిఐ కళాశాల, అలాగే డిగ్రీ కళాశాలలు, రహదారుల నిర్మాణం, ఇలా అనేక సౌకర్యాల కల్పనకు అడుగులు వేయడం జరిగిందన్నారు. రైతాంగానికి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించడానికి ఎత్తిపోతల పథకాల ప్రక్షాళనకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో రక్షిత మంచినీటిని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేనతెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోకో పంటకు మద్దతు ధర ప్రకటించాలి

తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 25:కోకో పంటకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భోళ్ళ వెంకట సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబూరావు కోరారు. తాడేపల్లిగూడెం మండలంలోని పలు గ్రామాల నుండి కోకో రైతులు బోళ్ళవెంకట సుబ్బారావు నాయకత్వంలో తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు . అక్కడ ధర్నా చేసి తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఆర్డీవో కార్యాలయంలోనూ కూడా కోకో రైతుల సమస్యలపై మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు బోళ్ళు వెంకట సుబ్బారావు, చింతకాయల బాబూరావు మాట్లాడుతూ కోకో గింజల ధర రోజు రోజుకీ పడిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. గత సీజన్లో కిలో అంతర్జాతీయ మార్కెట్ రేటు ప్రకారం 1000 నుండి 1100 రూపాయలు వరకు కంపెనీలు కొనుగోలు చేశాయని, ఈ సీజన్లో సగానికి పైగా ధర పడగొట్టి కంపెనీలు అడుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని అంతర్జాతీయ మార్కెట్లో ధరకు అనుగుణంగా కోకో పంటకు మద్దతు ధర అందే విధంగా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని వారు కోరారు. పామాయిల్ పంటకు ప్రభుత్వం విధించినట్టుగా కోకో గింజలు శుద్ధి, తయారీ సంస్థను స్థాపించాలని కోకో పంటకు మద్దతు ధర ప్రకటించాలని వారు కోరారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు చర్ల పుల్లారెడ్డి ,ఆంధ్ర ప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎలమాటి విశ్వేశ్వరరావు, పోలిన సత్యనారాయణ, ఆకలపాటి అప్పారావు, నీరుకొండ సుబ్బారావు, గొల్లపూడి సుబ్బారావు, పెల్లి శెట్టి సోమరాజు, నల్లూరి శ్రీనివాసరావు, గంగమని బుల్లి వెంకయ్య, కొడవటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ గడి బాపనమ్మ తల్లి జాతర మహోత్సవాలు

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే శిరీష దేవి దంపతులు

గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ,మార్చి 25 : రంపచోడవరం మండలం సీతపల్లి మాతృశ్రీశ్రీశ్రీగడిబాపనమ్మ అమ్మవారి జాతర మహోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి .ఈ సందర్భంగా అమ్మవారికి మహా కుంభం కార్యక్రమం, గ్రామ ప్రజలు అమ్మవారికి ఘనంగా సారె సమర్పించారు. ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారికి ఉయ్యాల సేవ నిర్వహించారు. ఆలయ అర్చకులు బత్తిన రామకోటేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ శాసనసభ్యులు మిరియాల శిరీష, విజయభాస్కర్ దంపతులు అమ్మవారి కి పట్టు వస్త్రాలు సమర్పించారు. జాతర మహోత్సవాలు ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ,ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.ఆలయకార్యనిర్వహణాధికారి
గండేపల్లిసత్య రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విశ్వహిందూ పరిషత్ కార్యవర్గసభ్యులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో భక్తులు, పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

మల్లవరం గ్రామంలో నవోదయ 2.0 కార్యక్రమం

గోకవరం, పెన్ పవర్, మార్చి 25 : గ్రామాల్లో సారా నిర్మూలన కార్యక్రమం నవోదయ 2.0 కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని మల్లవరం గ్రామంలో నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సారా నిర్మూలనకు చేపట్టవలసిన కార్యక్రమాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.సారా నిర్మూలనకు సహకరించాలని వారిని కోరారు.సారా తయారీదారులు తమ వృత్తిని మానుకోవాలని లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తామని అయినప్పటికీ సారా తయారీ మానుకోకపోతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.పోలీసు, రెవెన్యూ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో సారా నిర్మూలనకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ వినీష, కోరుకొండ ఎక్సైజ్ సిఐ శ్రీనివాస బాలాజీ, ఎస్సై, సిబ్బంది,గ్రామ సర్పంచ్, ఎమ్పీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీనూకాంబిక భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

- పారిశుద్ధ్యం పట్ల శ్రద్ధ వహించాలి
- ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి
- ఆర్‌డీఓ శ్రీకర్, రూరల్ సీఐ విద్యాసాగర్ వెల్లడి

ఆలమూరు, పెన్ పవర్ మార్చి 25:చింతలూరులో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న శ్రీనూకాంబిక అమ్మవారి జాతర తీర్థోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పించడంతో పాటు కనీస సౌకర్యాల కల్పనను కృషి చేయాలని కొత్తపేట ఆర్‌డీఓ పి.శ్రీకర్ కోరారు. స్థానిక నూకాంబిక అమ్మవారి ముఖ మండప ఆవరణలో మంగళవారం అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్ష జరిగింది. ఈసందర్భంగా ఆలయ ఈఓ ఉండవల్లి వీర్రాజు చౌదరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆర్‌డీఓ శ్రీకర్, రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్.విద్యాసాగర్ పాల్గొని ఈనెల 28న ప్రారంభమయ్యే జాతర, తీర్థ మహోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.తీర్థ మహోత్సవాలకు విచ్చేసే భక్తులకు సక్రమంగా త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, చంటిపిల్లకు పాలను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆర్‌డీఓ శ్రీకర్ ఆదేశించారు. అలాగే పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అనువైన చోట్ల సామూహిక మరుగుదొడ్లను నిర్మించాలన్నారు. రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్.విద్యాసాగర్ మాట్లాడుతూ జాతర, తీర్థానికి వచ్చే భక్తులకు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఎక్కడికక్కడ పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించామన్నారు. దీంతో పాటు గ్రామ సచివాలయం వద్ద అవుట్ పోస్టును ఏర్పాటు చేసి శాంతిభద్రతలకు విఘాతం లేకుండా భారీ పోలీసు బందోబస్తుతో విస్తృతమైన రీతిలో పర్యవేక్షణ చేస్తామని సీఐ విద్యాసాగర్ పేర్కొన్నారు.

శ్రీనూకాంబిక తీర్థంలో రక్షణ వాహనాల ఏర్పాటు

శ్రీనూకాంబిక అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవంలో ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఫైరింజన్‌తో పాటు 108 వాహనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మండపేట ఫైర్ ఇన్‌స్పెక్టర్ జె.హనుమంతరావు, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డి.సాయికిషోర్ తెలిపారు. జాతర, తీర్థోత్సవాలకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని ట్రాన్స్‌కో డిఎంకె.దుర్గా ప్రసాద్ తెలిపారు. అలాగే రావులపాలెం, రామచంద్రపురం, రాజమహేంద్రవరం బస్ డిపోల నుంచి తీర్థోత్సవాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తామని ఆర్‌టీసీ అధికారులు తెలియజేశారు. విద్యుత్‌లంకరణ చేపట్టే సమయంలో జాగ్రత్తగా విద్యుత్ తీగలను జాగ్రత్తగా అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని ఈఓ వీర్రాజు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయ ఆవరణలో అధికారులందరూ సంయుక్తంగా అమ్మవారి తీర్థోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.

శ్రీనూకాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు

శ్రీనూకాంబిక అమ్మవారిని డివిజన్, మండల స్థాయి అధికారులు దర్శించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆర్‌డీఓ శ్రీకర్, ఎంపీడీఓ ఏ రాజు, రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్,విద్యాసాగర్, ఎస్సై ఎం,అశోక్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. తొలుత ఆలయ మర్యాదలతో ఈఓ వీర్రాజు చౌదరి అధికారులందరికి సాదర స్వాగతం పలికారు. తహసీల్దార్ కె జే ప్రకాష్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఎస్.రవికుమార్, జేఈ పి,పద్మ, హెచ్‌ఈ ఏవివి,రాజా, లైన్ ఇన్‌స్పెక్టర్ వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరిమికొట్టేందుకు ఈగల్ క్లబ్స్ ఏర్పాటు

జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 25: కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు గంజాయి తరిమికొట్టేందుకు జగ్గంపేట పోలీస్ సర్కిల్ పరిధిలో అన్ని విద్యా సంస్థల్లో యాంటీ నార్కోటిక్ క్లబ్ (ఈగల్ క్లబ్స్) ఏర్పాటు చేసినట్లు జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. జగ్గంపేట సర్కిల్ పరిధిలో అన్ని హైస్కూల్స్, జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్ కాలేజీలు, యూనివర్శిటీ కలిపి మొత్తం 48 విద్యాసంస్థల్లో 480మందితో ఈగల్ క్లబ్ లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దీనికి కోఆర్డినేటర్ గా ఆయా విద్యాసంస్థల ప్రిన్సిపాల్ వ్యవహరిస్తారని ఇద్దరు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్, అలాగే ఎనిమిది మంది విద్యార్థులు (నలుగురు విద్యార్థులు, నలుగురు విద్యార్థినులు)లతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. గంజాయి నిర్మూలనకు సెమినార్లు, వర్క్ షాప్ నిర్వహించి గంజాయి కష్టనష్టాలపై అవగాహన కల్పిస్తాన్నారు. ఈగల్ కాల్ సెంటర్ హెల్ప్ లైన్ 1972 నెంబర్ ను అందరికీ తెలియపరుస్తామని సీఐ వైఆర్ కె తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాల్లో కార్పొరేట్ స్థాయి విద్యాబోధన

అంగన్వాడీ కేంద్రాలు ఇక నుంచి అభ్యాసన కేంద్రాలుగా మార్పు.

జిల్లా మాతాశిశు సంక్షేమశాఖ పీడీ శాంత కుమారి వెల్లడి.

ఆలమూరు, పెన్ పవర్, మార్చి 25:అంగన్వాడీ కేంద్రాల్లో సమూల మార్పులను తీసుకురావడం ద్వారా చిన్నారులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించి అభ్యాసన కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేష కృషి చేస్తున్నాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శాంతి కుమారి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అలమూరు మండలంలోని జొన్నాడ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ్ బి- పడాయి బి అనే పథకం పై అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చే మూడు రోజుల శిక్షణ మంగళవారం ప్రారంభమైంది. కొత్తపేట ఐసీడీఎస్ సీడీపీఓ అధికారి గజలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈశిక్షణా తరగతులకు పీడీ శాంతి కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా పారదర్శకమైన రీతిలో అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని వివరించారు. అంగన్వాడీ కేంద్రాలను అభ్యాసన కేంద్రాలగా తీర్చిదిద్దేందుకు అంగన్వాడీ టీచర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అంగన్వాడీ చిన్నారుల్లో నవచైతన్య తీసుకురావడంతో పాటు చదువుపై పూర్తి దృష్టి కేంద్రీకరించడం, సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవలసిన ఆహారం, జాగ్రత్తల తదితర వాటిపై శిక్షణ ఇవ్వడం ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అందులో భాగంగానే అంగన్వాడీ కేంద్రాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను బోధించేలా అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణా తరగతులను అంగన్వాడీ కార్యకర్తలంతా సద్వినియోగం చేసుకుని అవగాహన కల్పించుకోవాలని ఆమె సూచించారు. కొత్తపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి గజలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులకు విద్యను ఏ విధంగా బోధించాలన్న దానిపై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే తద్వారా వారికి సులువైన మార్గంలో విద్యను బోధించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈశిక్షణలో అవగాహన చేసుకున్న అంశాలు ఆధారంగా చిన్నారులకు నాణ్యమైన విద్య ను అందించాలని ఆమె పేర్కొన్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్లు టీఎస్వీ నాగలక్ష్మి, వై అరుంధతి, ఎస్ కె. ఫాతిమా, వై.హిమశ్రీ పాల్గొన్నారు.

ఒమ్మంగి గ్రామంలో మురళిరాజు పర్యటన....

పలువురికి ఆర్థిక సాయం అందజేత

ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 25 : మండలంలోని ఒమ్మంగి గ్రామంలో వైస్సార్సీపీ నాయకుడు దార నూకరాజు చేతికి ఆపరేషన్ చేసి ప్లేట్లు తీయించుకోవడంతో వారిని పలకరించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకుని 10 వేల రూపాయలు ఆర్థిక సాయం చెక్కు అందచేసి కష్టంలో ఉన్న ప్రతి పేదవారికి అండగా ఉంటానని భరోసా కల్పించిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ు% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు. ఈ కార్యక్రమంలో ముమ్మిడి వీరబాబు ,మిత్తన వీరబాబు , గంట గంగబాబు , ఉలిశెట్టి బుజ్జి , రామిశెట్టి దొరబాబు , గంట సత్యనారాయణ, గంట లచ్చుబాబు , నార్లంక వెంకన్నబాబు గారు,రామకుర్తి తమ్మరావు , తేలేటి శేఖర్, సుంకర రాంబాబు , నాగేశ్వరరావు , శివాజీ , కోలా తాతబాబు , దెందుకూరి హరిరాజు ,పోకనాటి వెంకటేశ్వరరావు, జువ్వల దొరబాబు, యాళ్ల ఏసు , కోలా సూరిబాబు , దోమలంక బాబ్జి , మద్రి సుబ్బారావు , అంబటి గణేష్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకులు నింపడం లేదు.. గుత్తేదారుల జేబులు నింపుతున్నాయి

ఏలూరు పెన్ పవర్ మార్చి 25: దెందులూరు మండలం పోతునూరు పంచాయతీ తాగునీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో పైపులైన్ల లీకేజీలు, మోటార్ల రిపేర్లు కింద ఆర్థిక సంఘం నిధులు నీరు గారి పోతున్నాయి. గత ఏడాది మార్చి నుండి ఈ ఏడాది మార్చి 24 వరకు గ్రామపంచాయతీ పరిధిలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఆర్టీసీ పైపులు నిర్మాణం, ఫిల్టర్ బెడ్ల రీఛార్జి, లీకేజీలకు రూ. 12 లక్షల 70 వేలు ఆర్థిక సంఘం నిధులు గ్రామీణ నీటి సరఫరా విభాగం అంచనాలతో గుత్తేదారులకు చెల్లించారు. అయినా గ్రామపంచాయతీ పరిధిలో శివారు కాలనీ ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందక ఇక్కట్లకు గురవుతున్నారు. తాగునీరు సరఫరా చేసే మోటార్లకు కనీసం రక్షణ ఏర్పాటు చేయకుండా, వాడేసిన టైర్లను వాటిపై తప్పడంతో అవి ఎండకు ఎండి, వానకు తడిసి తరచూ రిపేర్లకు గురవుతున్నాయి. వేసవి సమీపిస్తున్న కొద్దీ నీటి ఎద్దడి ఏర్పడే పరిస్థితులు నెలకొంటున్నాయని శ్రీవారు కాలనీల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బదిలీ స్వామి శ్రావణ నక్షత్రం మాస కల్యాణం

అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణ మహోత్సవం

ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 25:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి, గోపాలస్వామి ఆలయం మంగళవారం ఆలయ సన్నిధిలో స్వామివారికి విశిష్ట పూజా కార్యక్రమాలు అర్చకులు ఎంతో ఘనంగా నిర్వహించారు . అనంతరం స్వామివారి సన్నిధిలో ఉన్న కల్యాణ మండపంలో శ్రీ జగన్మోహిని కేశవ స్వామి శ్రావణ నక్షత్రం మాస కల్యాణ మహోత్సవం ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు అత్యంత వైభవంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి భాగవతుల వెంకటరమణమూర్తి దంపతులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవం కనులారా తిలకించడానికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో మాట్లాడుతూ తదుపరిమాస కళ్యాణం 2025. 4. 22 జరిగే మాస మాస కళ్యాణం లో పాల్గొనే భక్తులకు, వివాహం, సంతానం, విద్య ,ఉద్యోగం ,బదిలీ ,పదోన్నతి , విదేశీయానం ,ఆరోగ్యం, వ్యాపారం, మొదలు కోర్కెలను నెరవేరుతాయని నేరుగా పూజా కార్యక్రమం పాల్గొనలేని భక్తులు 919911334733 నంబరు సంప్రదించి ఆన్లైన్ ద్వారా రుసుము 750 /- పూజా కార్యక్రమంలో పాల్గొనవచ్చని స్వామివారి కల్యాణ ప్రసాదం పోస్ట్ ద్వారా పంపడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు.

14మందిపై బైండోవర్ కేసు నమోదు

జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 25: జగ్గంపేట సర్కిల్ పరిధిలోని కిర్లంపూడి, జగ్గంపేట, గండేపల్లి మండలాల్లో రౌడియిజానికి పాల్పడుతున్న 14మందిని ఆయా మండలాల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టులో మంగళవారం హాజరుపరిచినట్లు జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు వారిపై సత్ ప్రవర్తన కొరకు బైండోవర్ ఓపెన్ చేయడం జరిగిందన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ రౌడీయిజానికి పాల్పడితే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆర్థిక కార్యదర్శిగా వాసా నాగ వీర దుర్గాప్రసాద్

ఆలమూరు, పెన్ పవర్, మార్చి 25:చింతలూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వాసా నాగ వీర దుర్గాప్రసాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆర్థిక కార్యదర్శిగా నియమితులయ్యారు. బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం సారథ్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గుబ్బల మురళీకృష్ణ, సుబ్బరాజు, పల్లంరాజు, మండల శాఖ అధ్యక్షులు బొంతు లోకేష్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు మరియు మండలంలో అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

చిన్నారుల్లో పఠనాసక్తి పెంచడానికి కథలు దోహదం

ఆలమూరు, పెన్ పవర్, మార్చి 25:చిన్నారుల్లో నైతిక విలువలు, పఠనాసక్తి పెంపొందించడానికి కథలు ఎంతగానో దోహదం చేస్తాయని పలువురు వ్యాఖ్యానించారు. బాల మందిరం, గోదావరి బాలోత్సవం నేతృత్వంలో జరిగిన బాలల కథల పోటీల్లో విజేతలుగా నిలిచిన 80 ఉత్తమ కథలతో కూడిన గోదావరి బాలల కథలు పుస్తకాన్ని మంగళవారం చింతలూరు శ్రీనూకాంబికా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆర్డీవో పి.శ్రీకర్, ఎంపీడీవో రాజు, ఎమ్మార్వో కె.జె ప్రకాష్ బాబు, ఎంఈఓ భమిడిపాటి అప్పాజీ, ఎస్సై అశోక్ తదితర అతిరథ మహారథుల సమక్షంలో ఆవిష్కరించారు. చిన్నారుల కోసం చిన్నారులే రాసిన కథలు పుస్తకంగా రావడం అభినందనీయమన్నారు. చిన్నారుల్లో రచనాసక్తిని ప్రోత్సహించడానికి బాల మందిరం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో బాల మందిరం వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ శ్రీ, ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ ఎస్ రవికుమార్, మండపేట ఫైర్ ఇన్స్పెక్టర్ ఏ హనుమంతరావు, ఏ పద్మ, చింతలూరు తెలుగుదేశం నాయకులు వైట్ల శేషబాబు, గన్ని చిన్నబ్బు, ఉపాధ్యాయులు వుడతా వెంకటేశ్వరరావు,వాసా దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆకు తీగ పాడులో పొలంబడి

తాడేపల్లిగూడెం, పెన్ పవర్,మార్చి 25: పెంటపాడు మండలం ఆకుతీగపాడులో పొలంబడి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి గా పాల్గొన్నారు. రైతుల సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జెసి మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా వరి పొలాలు సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించడం, రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడటం, లాభసాటి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడం, తదితర అంశాలను వివరించడం జరుగుతుందన్నారు. అలాగే కోత దశకు వచ్చిన వరి పొలాలు 80 శాతం గింజలు గట్టిపడిన తరువాత కోత కోసి రెండు రోజులు పనలు ఆరబెట్టి 17 శాతం తేమ వచ్చినా తరువాత రైతు సేవా కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని తీసుకురావాలని అన్నారు. పి ఎం డి ఎస్ నవధాన్యాలు సాగుకు సంబంధించి పచ్చి రొట్ట పైరు విత్తనాలును 10 కేజీలు ప్యాకెట్లు రూ.700 చొప్పున రైతులకు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అందించారు. రబీ సాగు కోత కోయక ముందు పచ్చి రొట్ట విత్తనాలను చల్లాలన్నారు. తద్వారా భూమి సారవంతంమై అభివృద్ధి చెంది కార్బన్ శాతం పెరిగి పంట దిగుబడి బాగా వస్తుందన్నారు. చిరిగిన గోనే సంచులు ఎక్కువగా వస్తున్నాయని వాటి వల్ల ఇబ్బంది కలుగుతుందని అన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులు వద్ద నుండి వచ్చే సంచులకు నంబర్లు ఇవ్వడం జరుగుతుందని, వచ్చిన సంచులకు నెంబర్లు ఇవ్వడం వలన వాటి స్థానంలో తిరిగి కొత్త సంచులను తీసుకోవటం జరుగుతుందని అన్నారు. పెంటపాడులో ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ముదునూరుపాడు గ్రామం వద్ద రైతులు కోసిన వరి పొలాలు ఎక్సెల్ పది రకం ధాన్యమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యమును అమ్ముకొని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని అన్ని రకముల ధాన్యమును కొనుగోలు చేయటం జరుగుతుందని రైతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఖతీబ్ కౌశల్ భానో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు పి.మురళీకృష్ణ, ఏవో కె.పార్థసారథి, తహశీల్దార్ సీతారత్నం, ఎంపిడిఓ, ఎం ఎల్ ఓ రవి, గ్రామ సర్పంచ్ డి.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కె.వెంకట్రావు, నీటి సంఘం అధ్యక్షులు ఎం.సూర్యచంద్రరావు, బాబు, ధనరాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారులకు నేలకొరిగిన పంటల వివరాలు -ఏవో రాజరాజేశ్వరి

గోకవరం, పెన్ పవర్, మార్చి 25 : గత సోమవారం సాయంత్రం సంభవించిన ఈదురుగాలులకు మండలంలో నేలకొరిగిన పంటల వివరాలను జిల్లా అధికారులకు నివేదించినట్లు మండల వ్యవసాయ అధికారిణి రాజరాజేశ్వరి తెలిపారు. గ్రామస్థాయిలో వీఆర్వోలు, వ్యవసాయ సిబ్బంది అందజేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం మండలంలో 830 ఎకరాల వరి పంట, 280 ఎకరాల మొక్కజొన్న పంట ఈదురుగాలులకు నేలకు ఒరిగినట్లు ఏవో తెలిపారు. తంటికొండ గ్రామంలో నేలకు ఒరిగిన వరి పంటను తహసీల్దార్ సాయి ప్రసాద్ స్థానిక రెవెన్యూ సిబ్బంది, నాయకులతో కలిసి స్వయంగా పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 25: స్థానిక రామవరం వైపు వెళ్లే జాతీయరహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగ్గంపేటకు చెందిన సిగిరెడ్డి రాంబాబు(59) లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. ఆయన ప్రతీ రోజు రామవరం గ్రామంలో జాతీయరహదారి పక్కన లారీ యూనియన్ కార్యాలయానికి వెళ్తుంటారు. అదేవిధంగా మంగళవారం ఉదయం స్కూటీపై లారీ యూనియన్ కార్యాలయానికి వెళ్తుండగా మార్గమధ్యలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన కారు స్కూటీని ఢీకొంది. దీంతో స్కూటీపై ఉన్న రాంబాబు కిందపడి బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. దీనిపై మృతుడి తనయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు పొందిన డాక్టర్ చప్పిడి

కాకినాడ.పెన్ పవర్ మార్చి 25 : అలయన్స్ అంతర్జాతీయ సమావేశం చెన్నై హొటల్ సవేరా లో జరిగింది ఈ సమావేశంలో అంతర్జాతీయ అధ్యక్షులు బాలచంద్రన్ చేతుల మీదుగా డాక్టర్ చప్పిడికి అంబాసిడర్ఆఫ్ గుడ్ విల్ అవార్డు దక్కింది ఈ అవార్డు అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థలో అత్యధిక విలువైనది అలాగే ఇంటర్నేషనల్ 100% ప్రెసిడెంట్ మెడల్ మరియు సర్వీస్ అవార్డ్ 100% గ్రోత్ అవార్డ్ 100% లీడర్షిప్ మెడల్ మరియు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ బాలచంద్రన్ చేతుల మీదుగా అందుకోవటం జరిగింది అని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు రాష్ట్ర శెట్టిబలిజ డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సేవలు మరిన్ని గుర్తింపుని ఇస్తాయని ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు సాగాలని మనకున్న దానిలో ఎంతో కొంత పరులకు సహాయం చేయడం చాలా మంచిదని తద్వారా భగవంతుడు మనకు మేలు చేకూరుస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే ఈ 2024 25 సంవత్సరం గవర్నర్ అలై వనం శ్రీనివాసరావు మరియు ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలై మాటూరి శిరీషలకు కూడా ఈ అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు వారు చేసిన సేవలకు గుర్తింపుగా సవేరా హొటల్ లో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అలై డిబిజి శాస్త్రి అంతర్జాతీయ మొదటి ఉపాధ్యక్షులు థర్డ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ రాజేశ్వరరావు సెకండ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ తోమర్ మరియు జిల్లాకు చెందిన జిల్లా గవర్నర్ ఎలెక్ట్ గోవిందరాజు పెంకె మరియు శివకుమార్ రీజియన్ చైర్మన్ సుభద్ర గణేష్ దుర్గ సుభద్ర జోన్ చైర్మన్ నాగేంద్ర శ్రీనివాస్ రజనీ గౌరీ వరప్రసాద్ వైస్ గవర్నర్ అలై మాధవరావు ఫస్ట్ గవర్నర్ కె వి వి సత్యనారాయణ శ్రీదేవి డాక్టర్ జలగం కృష్ణ ప్రసాద్ చిట్టూరి వరప్రసాద్ పి ఆర్ వో సతీష్ తదితరులు వీరిని అభినందించారు జిల్లా 106 లో ఇప్పటి వరకు అరుదైన అవార్డుగా వారు పేర్కొన్నారు ఈ మూడు అవార్డులు జిల్లాకు దగ్గడం గర్వకారణం అని వారు తెలిపారు.

ఘనంగా ఆకుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్

కాకినాడ.పెన్ పవర్ మార్చి 25 :జనసేన పార్టీ సీనియర్ నాయకులు,స్థానిక 38వ డివిజన్ ఇన్ చార్జ్ ఆకుల శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు భారీ ఎత్తున వేడుకలు నిర్వహించి కేక్ కటింగ్ చేయించారు.ఈ సందర్భంగా నగరానికి చెందిన ప్రముఖ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సారధ్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.అలాగే నేత్ర పరీక్షలు నిర్వహించి దృష్టి లోపాలకు కళ్ళద్దాలు అవసరం, శస్త్ర చికిత్స ఆవశ్యకత తెలియజేశారు.అలాగే ప్రముఖ దంత ఆసుపత్రి పార్ధ కు చెందిన వైద్యులు తమ సేవలు ఉచితంగా అందజేశారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ క్రమశిక్షణకు,సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు.రాష్ట్రం లో ఏ కార్యకర్త ఇంట్లో ఏ కార్యక్రమం జరిగినా అది సమాజానికి ఉపయోగపడే విధంగా రూపకల్పన చేసుకోవడం ఒక్క జనసేన పార్టీకి మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. ముఖ్యంగా స్థానిక 38వ డివిజన్ నాయకులు ఆకుల శ్రీనివాస్ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ముందుంటారని తెలిపారు. ఈసారి జన్మదిన వేడుకల్లో భారీ ఎత్తున వైద్య శిభిరం, అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం ఆకుల శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో చోడిశెట్టి శ్రీమన్నారాయణ, వాడ్రేవు లోవరాజు, బడే వేంకట కృష్ణ,శిరీష, బండి సుజాత, రచ్చ ధనలక్ష్మి, దీప్తి, బోడపాటి మరియా,చోడిపల్లి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

నవోదయ సీట్లు సాధించిన సెయింట్ మేరీస్ విద్యార్థులు..

అడ్డతీగల, పెన్ పవర్, మార్చి 25: స్థానిక సెయింట్ మేరిస్ పాఠశాల విద్యార్థులు 2024-25 నవోదయ ఫలితాల్లో 2 సీట్లు సాధించారు.మంగళవారం విడులైన నవోదయ ఫలితాల్లో ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కూడా సెయింట్ మెరిస్ లో 5 వ తగరతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు దుర్గా స్వాగత్ , గీతా మాధురి లు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మినిమోల్ మాట్లాడుతూ ప్రతి ఏడాది తమ పాఠశాల విద్యార్థులు నవోదయ లో అ%అ%ర్హత సాధించడం తమ పాఠశాల విద్యా ప్రమాణాల స్థాయిని తెలుపుతున్నాయని అన్నారు.

ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు వారి అభినందించారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

-వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.

కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 25: ప్రత్తిపాడు నియోజకవర్గంలో గిరిజనుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని గిరిజనులతో మా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు మండలంలో గిరిజన గ్రామంమైన పాండవులపాలెంకు చెందిన పలువురు గిరిజన వాసులు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును కిర్లంపూడి ముద్రగడ స్వగృహంలో మంగళవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా పలువురు గిరిజనులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజనలకు అన్ని విధాలుగా అండగా ఉండేదని ,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గిరిజనుల అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెల్లిసత్యనారాయణ, కర్రి నాగేశ్వరరావు, గిరిబాబు దృష్టికి తీసుకువెళ్లారు.గ్రామం లో ఇరటా లక్ష్మికి భూమిలోకి కొంతమంది వెళ్లనివ్వకుండా అడ్డుపడుతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని గిరిబాబుకు తెలియజేశారు. గిరిబాబు మాట్లాడుతూ తక్షణమే సమస్యను పరిష్కరించే విధంగా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేదుకు కృషి చేస్తా నని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇరటా శివ,అడ్డాల నరసింహమూర్తి, ఒనుగుల సీతయ్య, రేచుకట్ల రాంబాబు,సోమాల శ్రీను, కురిపెల్లి శ్రీను, రెల్లి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల వేతనాన్ని పెంచాలి

పెనుమంట్ర,పెన్ పవర్, జనవరి-25:తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల వేతనాన్ని పెంచాలని తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ఎంప్లాయిస్ (సిఐటియు- అనుబంధం) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భీమవరం సిఐటియు కార్యాలయంలో సమావేశం ఎం నాగార్జున అధ్యక్షతన తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఎక్స్ప్రెస్ డ్రైవర్ల వేతనాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 31వ తేదీతో అరవిందో కాంట్రాక్టు ముగిస్తున్న సందర్భంగా రూ. 18000 వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పది సంవత్సరాల నుండి పని చేస్తున్న ఒక్క రూపాయి కూడా వేతనం పెంచకపోవడానీ సమావేశం నిరసన వ్యక్తం చేసింది. వాహనాల రిపేర్లు చేయించకుండా వాటి మీద పనిచేయడం చాలా కష్టంగా ఉందని తెలిపారు. రోజురోజుకి యాప్ లను పెంచి , సెల్ ఫోన్లు ఇవ్వకుండా పని భారాన్ని పెంచారని అన్నారు. ప్రభుత్వమే నేరుగా జీతాలు ఇచ్చి ఎక్స్ప్రెస్ డ్రైవర్ని రెగ్యులర్ చేయాలని అన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలని సమావేశం తీర్మానించింది, జిల్లాలో పనిచేస్తున్న ఎక్స్ప్రెస్ డ్రైవర్లు అందరూ సమావేశమై నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేసుకున్నారు, జిల్లా అధ్యక్షులుగా ఎం నాగార్జున, కార్యదర్శిగా పి రాము, ఉపాధ్యక్షులుగా పంతం మణికంఠ, ట్రెజరర్ గా పంతగాని అమర్ బాబులతో కమిటీని ఎన్నుకున్నారు. రాబోయే రోజుల్లో ఎంప్లాయిస్ సమస్యల మీద రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం కావాలని సమావేశం తీర్మానించింది.

స్కూల్ బస్సులు, వ్యాన్లు సేఫ్టీ, సెక్యూరిటీ జాగ్రత్తలు పాటించాలి

జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్

జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 25: జగ్గంపేట పోలీస్ సర్కిల్ పరిధిలోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాల్లోని అన్ని విద్యాసంస్థలు (పాఠశాలలు, కాలేజీలు) బస్సులు, వ్యాన్లు తదితర వాహనాలు సేఫ్టీ, సెక్యూరిటీ జాగ్రత్తలు పాటించాలని జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ సూచించారు. వెహికల్ ఫిట్నెస్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లు ఉండాలని, డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, డ్రైవర్ మినిమం ఐదు సంవత్సరాల అనుభవజ్ఞుడై ఉండాలన్నారు. వీటిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఇటీవల కాలంలో జగ్గంపేట మండలంలో రెండు స్కూల్ బస్సులు ప్రమాదానికి గురయ్యాయన్నారు. విద్యార్థులు చిన్నపాటి గాయాలతో బయటపడ్డారని యాజమాన్యాలు ఎప్పటికప్పుడు వాహనాలపై దృష్టిపెట్టాలన్నారు. అతివేగంగా బస్సులు నడపరాదని, నిర్లక్ష్యంగా ఫోన్ మాట్లాడుతూ, పాటలు వింటూ వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించి పాఠశాలలకు తరలిస్తే ఊరుకునేది లేదని సీఐ పేర్కొన్నారు.

ఆ ఊరికి ఏమైంది...

గ్రామంలో ప్రతి ఇంటిలో క్యాన్సర్ పేషంట్

కాకినాడ, మార్చి 25, పెన్ పవర్: ఒకరికి కాదు.. ఇద్దరికి కాదు.. ఏకంగా గ్రామంలో సుమారు 200 మందికి పైబడే కేన్సర్ వ్యాధి లక్షణాలు నిర్ధారణ అవ్వడం కలవరానికి గురిచేస్తోంది.. వైద్యపరీక్షల ద్వారా 23 మందికి కేన్సర్‌ను గుర్తించిన అధికారులు గ్రామంలో ఉన్న పరిస్థితిని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతితోపాటు ఉన్నతాధికారులకు వివరించారు.. ఇంకా గ్రామంలో ఎంతమందికి క్యాన్సర్ ఉందో తెలుసుకునే ప్రయత్నంలో నిమగ్నమైన అధికారులు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు.. ప్రాధమికంగా గ్రామంలో చాలా మంది చిన్నారుల్లో కూడా కాలేయ సంబందిత వ్యాధులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలుస్తోంది.. ఇదిలా ఉంటే బలభద్రపురంలో క్యాన్సర్ కోరల్లో ప్రజలు చిక్కుకుంటున్న పరిస్థితిపై అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీలో కూడా ప్రస్తావించడంతో దీనిపై ప్రభుత్వ, అధికార యంత్రాంగం కూడా ప్రత్యేక దృష్టిసారించిన పరిస్థితి కనిపించింది.. బలభద్రపురం గ్రామంలో క్యాన్సర్ కోరలు చాస్తోందన్న వార్త గ్రామంలో తీవ్ర భయాందోళనలు నెలకొంటున్న పరిస్థితి కనిపిస్తోంది.. తమ ఒంట్లో ఏ క్యాన్సర్ రాకాసి ఉందోనన్న అనుమానాలు ఆ గ్రామస్తుల మాటల్లో కనిపిస్తున్నాయి.. ఎందుకంటే ఈగ్రామంలోనే ఇప్పటికే 23 మంది క్యాన్సర్ బారిన పడడం గమనార్హం. ఇంకా సుమారు 200 మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు సమాచారం. అయితే అధికారులు ఇంకా అధికారికంగా దృవీకరించకపోయినప్పటికీ తూర్పు గోదావరి జిల్లా వైద్యశాఖ, కాకినాడ నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందాలు సారధ్యంలో గ్రామంలో 32 బృందాలుగా సర్వే చేస్తున్నారు.. అయితే ఇప్పటికే గ్రామంలో 23 మంది క్యాన్సర్ చికిత్సలో ఉండగా మరికొంత మందికి ఈ వ్యాధి ఉందన్న సమాచారంతో గ్రామంలో తీవ్ర భయాందోళన పరిస్థితి నెలకొంది..

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గ పరిధి... భలభద్రపురం గ్రామంలోనే గ్రాసిమ్ కెమికల్ ఇండస్ట్రీతో పాటు ఇతర పరిశ్రమలున్నాయి.. వీటినుంచి వెలువడే కాలుష్య వల్లనే గ్రామంలో ఈ భయంకర పరిస్థితులు నెలకొన్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు భూగర్భంలో డంపింగ్ చేయడం వల్ల భూగర్భజలాలు కాలుష్యకాసారాలుగా మారుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. బలభద్రపురం గ్రామంలో సుమారు 10 వేల మంది జనాభా ఉండగా ఎవ్వరిని కదిపినా క్యాన్సర్ కలవరం స్పష్టంగా కనిపిస్తోంది.. ఏప్రిల్ 2022లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలభద్రపురం శివారు ప్రాంతంలో గ్రాసిమ్ ఇండస్ట్రీను ప్రారంభించారు.. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బలభద్రపురంలో క్యాన్సర్ కోరలు చాస్తోందని తన ప్రసంగంలో ప్రస్తావించారు. దీనిపై వైద్యఆరోగ్యశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేకపోతే ఇప్పటికే గ్రామంలో చాలా మంది క్యాన్సర్ బారిన పడ్డారని, మరింత మందికి ఈ వ్యాధి ఉండే అవకాశం లేకపోలేదని, గ్రామంలో తక్షణ చర్యలు చేపట్టి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతోపాటు క్యాన్సర్ కారకాలను గుర్తించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు వైద్యఆరోగ్యశాఖ మంత్రికి విన్నవించారు..

చర్యలకు ఉపక్రమించిన ఆరోగ్యశాఖ

తూర్పుగోదావరి జిల్లా బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల కలకలంపై రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. బలభద్రపురంలో అత్యధిక క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని అనపర్తి ఎమ్మెల్యే అసెంబ్లీలో పేర్కొన్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. దీంతో వెంటనే 31 మెడికల్ టీమ్ లను అక్కడికి పంపామన్నారు.నాన్ కమ్యూనకబుల్ 3.0 సర్వేలో భాగంగా నాన్ కమ్యూనకబుల్ డిసిజ్ క్యాన్సర్ స్క్రీనింగ్ మొదలు పెట్టామని వెల్లడించారు. ఇప్పటివరకు కోటి 93 లక్షల మందికి స్క్రీనింగ్ నిర్వహించగా వీరిలో లక్ష 45వేల 649 మంది వేర్వేరు క్యాన్సర్లతో భాదపడుతున్న అనుమానిత కేసులు వచ్చాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు."బలభద్రపురానికి సంబంధించి 10800 మంది జనాభాలో 3500 ఇళ్లు ఉన్నాయి. వీరిలో 2803 ఇళ్ల వద్దకు వెళ్లి 8830 మందికి పరీక్షలు చేయగా 38 కేసులు బయటపడ్డాయి. దీనిలో గతంలో క్యాన్సర్ ఉన్న కేసులు ఉన్నాయి. భారత్ లో 14 లక్షల 13 వేల కొత్త కేసులు వచ్చాయి. లక్ష జనాభాకు 367 మంది అంటే 10 వేలు జనాభా ఉన్న బలభద్రపురంలో 32 కేసులు ఉన్నాయి.అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాం. ఆయన అసెంబ్లీలో మాట్లాడటంతో మీడియాలో హైలెట్ అయ్యి అందరికీ తెలిసింది. అనపర్తి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుంటే లక్షా 19వేల మందికి స్క్రీనింగ్ చేయగా 736 సస్పెక్టెడ్ కేసులు వచ్చాయి. క్యాన్సర్ ట్రీట్ మెంట్ ను 2022-25 మధ్య ఎన్టీఆర్ వైద్య సేవ కింద లక్ష 13 వేల 363 మందికి చికిత్స చేశారు. బలభద్రపురంలో క్యాన్సర్ అనుమానిత కేసులు అసాధారణంగా పెరగలేదు. స్క్రీనింగ్ ట్రైన్డ్ సీహెచ్ సెంటర్లలో ఉండే వారు చేస్తారు. ఆశా వర్కర్లు కాదు" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

కృష్ణబాబు- ప్రిన్సిపల్ సెక్రటరీ, వైద్యారోగ్య శాఖ

క్యాన్సర్ ను కన్ ఫామ్ చేయడానికి చేసే పరీక్ష బయాప్సీ మాత్రమే. మిగిలిన పరీక్షలన్నీ రూలౌట్ చేయడానికే. కేజీహెచ్, గుంటూరు, కర్నూలులో క్యాన్సర్ ట్రీట్ మెంట్ సౌకర్యాలు ఉన్నాయి. తొలి స్టేజ్ లో డయాగ్నోజ్ చేస్తే లైఫ్ స్పాన్ ను పెంచుకోవచ్చు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్లు కూడా ఓ టీంను బలభద్రపురం పంపారు. పర్యావరణ అంశాలు క్యాన్సర్ కు కారణం అంటే లంగ్స్, స్కిన్ ఎఫెక్ట్ కావాలి. ఆ తరహా క్యాన్సర్లు అక్కడ డయాగ్నోజ్ కాలేదు. ఇదే అంశంపై సీఎం కూడా రివ్యూ చేశారు.

పవన్ ప్లాన్ పక్కాగానే ఉందే...

ఏలూరు, మార్చి 25, పెన్ పవర్:

ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యూహం అదేనా? పదే పదే చంద్రబాబు నాయుడును పదిహేనేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని చెప్పడం వెనక కారణమేమై ఉంటుందన్న దానిపై ఆంధ్రప్రదేశ్ లో హాట్ టాపిక్ గా మారింది. ఆయన ఒక స్ట్రాటజీ ప్రకారమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ముందుచూపుతోనే ఈ కామెంట్స్ తరచూ చేయడం వెనక కూడా దూరదృష్టి ఉందని అంటున్నారు. చంద్రబాబు నాయుడు పట్ల తనకున్న అభిమానాన్ని పవన్ కల్యాణ్ చెబుతుంటే భవిష్యత్ లో తనకు టీడీపీ అనుకూలురు మద్దతు కూడా లభిస్తుందన్న కారణంతోనే చంద్రబాబు పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని పదే పదే కోరుతున్నారని చెబుతున్నారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ఒక రకంగా టీడీపీ శ్రేణులకు, నేతలకు కూడా కొంత ఇబ్బందికరంగా మారాయని చెప్పాలి. ఎందుకంటే చంద్రబాబు తమ అధినేత అయినప్పటికీ వారంతా నారా లోకేశ్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. నారా లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రిగా చేయాలన్న డిమాండ్ ఇటీవల కాలంలో ఊపందుకుంది. చిన్న స్థాయి నేతల నుంచి సీనియర్ నేతల వరకూ నారా లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రిగా చేయాలని అంటున్నారు. అయితే అందుకు జనసేన క్యాడర్ నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నారా లోకేశ్ కు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పదవి ఇవ్వడమేంటని సోషల్ మీడియాలో ప్రశ్నించారు.అయితే చంద్రబాబును పదే పదే పొగడటంతో పాటు ఆయనే పదిహేనేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకోవడం వెనక కూడా పవన్ కల్యాణ్ వ్యూహమేనంటున్నారు. తన వ్యాఖ్యలతో నారా లోకేశ్ డిప్యూటీ సీఎం పదవికి చెక్ పెట్టడమే కాకుండా, దరిదాపుల సమయంలో నారా లోకేశ్ ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించకూడదనే పవన్ కల్యాణ్ ఇలా చంద్రబాబును సీఎంగా కొనసాగాలంటున్నారన్న రాజకీయ విశ్లేషణలు

మొదలయ్యాయి. దీనివల్ల టీడీపీ సానుభూతి పరులతో పాటు ఆ ఓటు బ్యాంకు కూడా తనకు భవిష్యత్ లో అండగా నిలుస్తుందన్న భావన ఆయనలో ఉందన్నారు. అందుకే చంద్రబాబు నాయుడుప పదిహేనేళ్ల సీఎం అంటూ పదే పదే వ్యాఖ్యలు చేస్తూ పవన్ టీడీపీలో కొందరి మైండ్స్ ను బ్లాంక్ చేస్తున్నారంటున్నారు. చంద్రబాబు నాయుడు కూడా పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలకు ఖుషీ అవుతున్నారు. తనకు అండగా పవన్ కల్యాణ్ ఉంటారన్న నమ్మకంతో ఆయన జనసేనకు కూడా మంచి ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలున్నాయి. అదే సమయంలో నేతలు అక్కడకక్కడా ఇబ్బంది పెట్టినా పవన్ కల్యాణ్ అండ తనకు అవసరమని భావిస్తున్న చంద్రబాబు పవన్ కల్యాణ్ విషయంలోనూ భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ పరంగా చర్యలు తీసుకునే అవకాశాలున్నాయి. దీంతో పాటు బీజేపీని కూడా టీడీపీతో కలసి ప్రయాణం చేసేందుకు పవన్ కల్యాణ్ ఉపయోగపడతారని, కూటమి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు వీలవుతుందన్న అంచనాల్లో చంద్రబాబు ఉన్నారని చెబుతున్నారు.ఐ

టూరిజం హబ్ గా విజయవాడ

విజయవాడ, మార్చి 25, పెన్ పవర్:అమరావతికి గేట్ వేగా ఉన్న విజయవాడను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య, పర్యాటక కేంద్రంగా విరాజిల్లిన విజయవాడకు.. పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కృష్ణా తీరంలోని బెజవాడ నగరాన్ని వివిధ రంగాల సమగ్ర అభివృద్ధితోనూ పరుగులు తీయించాలని.. ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం అన్ని వర్గాల ప్రజలను భాగస్వాముల్ని చేసేందుకు.. ఎన్టీఆర్ జిల్లా అధికారులు పక్కా ప్లాన్‌తో ముందుకెళు తున్నారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.

1.విజయవాడకు పుదుచ్చేరి తరహాలో బ్రాండింగ్ తీసుకురావడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. 'వైబ్రెంట్ విజయవాడ' పేరుతో ఒక లోగోను రూపొందించాలని అధికారులు భావిస్తున్నారు.

2.ప్రభుత్వ శాఖలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, హోటల్ అసోసియేషన్, ఇతర సంఘాల సహాయంతో పర్యాటక ప్యాకేజీని రూపొందించనున్నారు. విజయవాడలో ఉన్న పర్యాటక ప్రదేశాలను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

3.మంటపం, గాంధీ కొండ, ప్రకాశం బ్యారేజీ, రాజీవ్ గాంధీ పార్కు, మొగల్రాజపురం గుహలు, ఉండవల్లి గుహలు, భవానీ ద్వీపం, కొండపల్లి కోట వంటి ప్రదేశాలను అభివృద్ధి చేస్తున్నారు. కనకదుర్గ అమ్మవారి దేవాలయం, మరకత రాజరాజేశ్వరీ దేవాలయం, వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం, ఆంజనేయస్వామి వారి దేవాలయం, ప్రసన్న గణపతి దేవాలయం, త్రిశక్తి పీఠం, రామలింగేశ్వర స్వామి దేవాలయం వంటి మతపరమైన పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేస్తున్నారు.

4.పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. పర్యాటకులకు వసతి, రవాణా, ఆహారం, ఇతర సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

5.విజయవాడ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం వివిధ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విజయవాడ పర్యాటక ప్రదేశాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

6.విజయవాడలో భవాని ద్వీపం మంచి టూరిస్ట్ స్పాట్. భవాని ద్వీపాన్ని ఒక గొప్ప పర్యాటక ప్రదేశంగా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అక్కడ కొత్త పర్యాటక ఆకర్షణలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

7.ప్రకాశం బ్యారేజీని కూడా పర్యాటక ప్రదేశంగా మార్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. బ్యారేజీ చుట్టూ పర్యాటక సౌకర్యాలు అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

8.విజయవాడలో ఉన్న చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఆ ప్రదేశాలను పర్యాటకులకు ఆకర్షణీయంగా మార్చడానికి చర్యలు తీసుకుంటోంది.

9.విజయవాడ నగరంలోనే కాకుండా.. చుట్టూ కొత్త హోటళ్లు, రిసార్ట్‌లను నిర్మించడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. అలాగే బెజవాడ చుట్టుపక్కల ఉన్న పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

10.విజయవాడకు దేశంలో ఎక్కడినుంచైనా సులభంగా చేరుకోవచ్చు. ఎయిర్, రైల్వే, రోడ్ కనెక్టివిటీ ఉంది. దీంతో పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ఎన్టీఆర్ జిల్లా అధికారులు ప్రయత్నిస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ

గుంటూరు, మార్చి 25, పెన్ పవర్: చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల రజని, నరసరావుపేట టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు మధ్య పరస్పర ఆరోపణలు జోరుగా సాగుతున్నాయి. వైసీపీలో హయాంలో ఆరోగ్యశాఖ మంత్రిగా మొన్న విడదల రజిని తన నియోజకవర్గంలో స్టోన్ క్రషర్స్ యజమానుల నుంచి డబ్బులు వసూలు చేశారంటూ ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ంఅః కేసులు నమోదు చేసింది. రేపో మాపో విడదల రజని అరెస్టు తప్పదు అంటూ ప్రచారం జరుగుతోంది. దీనిపై భగ్గుమన్న రజని టిడిపి నేతలపై ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుత నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు తనపై కక్ష కట్టారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. స్థానికంగా ఉన్న స్టోన్ క్రషర్ యజమాని నుండి రెండు కోట్లకు పైగా డబ్బులు వసూలు చేశారనేది ఆమెపై ఉన్న ఆరోపణ.మాజీ మంత్రి విడదల రజని చేసిన ప్రధాన ఆరోపణ తన కుటుంబాన్ని ప్రస్తుత ఎంపీ లావు కృష్ణదేవరాయులు టార్గెట్ చేశారని తన ఫోన్ కాల్ డేటాను సేకరించే ప్రయత్నం కూడా గతంలోనే చేశారని జర్మనీలో ఉంటున్న తన మరిది ని కూడా కేసుల్లో ఇరికించే కుట్ర జరుగుతుందని. నిజానికి ఒకప్పుడు కృష్ణదేవరాయలు కూడా వైసిపి ఎంపిగానే ఉండేవారు. అప్పటినుంచే వారిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయి. 2020లో గురజాల పోలీస్ స్టేషన్లో తనకు అవమానం జరిగిందని దాని వెనక అప్పటి వైసీపీ ఎంపీ కృష్ణదేవరాయల అధికార దుర్వినియోగం ఉందని రజని ఆరోపించారు. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలు నేపథ్యంలో కృష్ణదేవరాయలు టిడిపిలోకి రావడం నరసరావుపేట ఎంపీగా గెలుపొందడం జరిగిపోయింది. మరోవైపు వైసీపీ ఓటమి పాలయ్యింది. అప్పటినుంచి తనను కేసుల్లో ఇరికించే కుట్రలు ఎక్కువ అవుతున్నాయని విడదల రజని ఆరోపిస్తున్నారు. తనపై విడదల రజని చేసిన ఆరోపణలకు ఢిల్లీలో ఎంపీ లావు కృష్ణ దేవరాయలు కౌంటర్ ఇచ్చారు. తనకు బూతులు రావని, మాజీ మంత్రి రజినీలా అబద్దాలు ఆడడం రాదని ఆయన అన్నారు. రజిని కాల్ డేటా సేకరించి ప్రయత్నం తాను చేయలేదని తన ఇంట్లో కూడా మహిళలు ఉన్నారని వాళ్ళకో న్యాయం రజనీ కో న్యాయం అంటూ ఉండదని చెప్పుకొచ్చారు. రజినీ మాటలు వెనక ఎవరున్నారో తనకు తెలుసని చెప్పిన కృష్ణదేవరాయలు ఎవరో స్టోన్ క్రషర్ యజమాని ఇచ్చిన కంప్లైంట్ కు తనకు సంబంధం ఏంటని అన్నారు. తమ చాలా ఏళ్లుగా విద్యాసంస్థలు నడుపుతున్న ప్రభుత్వం నుంచి భూమిని తీసుకున్న సందర్భమే లేదని అన్నారు. పది రోజుల క్రితం విడదల రజని ఒక మధ్యవర్తి ద్వారా కేసులు నుంచి తనని తప్పించమని రాయబారం నడిపిన మాట వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. స్టోన్ క్రషర్ యజమాని నుండి తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేస్తానని చెప్పిన మాట నిజమో కాదో రజిని చెప్పాలని ఆయన అన్నారు.చేసిందంతా చేసి ఇప్పుడు ఇలా తనపై విమర్శలు చేయడం కరెక్ట్ కాదని చట్టం తన పని తాను చేసుకు పోతుందని కృష్ణదేవరాయలు మాజీ మంత్రికి కౌంటర్ ఇచ్చారు. తను వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా ఎవ్వరి పైనా ఎలాంటి విమర్శలు చేయలేదని తనను అనవసరంగా రెచ్చగొట్టొద్దని ఆయన స్పష్టం చేశారు. మరి రానున్న రోజుల్లో ఈ వివాదం ఇంకెన్ని టర్న్లు తీసుకుంటుందో చూడాలి.

శాపంగా మారిన సిన్సియారిటీ...

గుంటూరు, మార్చి 25, పెన్ పవర్: సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణకు ఇక మంత్రి పదవి దక్కే అవకాశాలు లేవు. ఎందుకంటే ఇప్పటికే కాపు సామాజికవర్గం కోటాలో అనేక మంది ఉండటంతో ఆయనకు ఈ టర్మ్ లో మంత్రిపదవి దక్కడం అనేది అసంభవమేనని చెప్పాలి. ఇటు జనసేన, అటు బీజేపీ, మరొకవైపు టీడీపీలోనూ కాపు సామాజికవర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎమ్మెల్సీ పదవుల విషయంలోనూ, మంత్రి పదవుల విషయంలోనూ కాపులకే ఈ మూడు పార్టీలు ఇప్పటికే ప్రాధాన్యత ఇచ్చాయి. దీంతో కన్నా లక్ష్మీనారాయణకు ఒకవేళ విస్తరణ జరిగినా మంత్రి పదవి దక్కే అవకాశం దాదాపు శూన్యమనే చెప్పాలి. ఎందుకంటే చంద్రబాబు కేబినెట్ లో ఇప్పటికే నలుగురు కాపు సామాజికవర్గానికి చెందిన వారుండటంతో పాటు నాగబాబుకు కూడా మంత్రి పదవి ఇస్తే ఐదుగురు అవుతారు. పవన్ కల్యాణ్, కందుల దుర్గేశ్ జనసేన నుంచి మంత్రి వర్గంలో ఉండగా, నిమ్మల రామానాయుడు, పొంగూరు నారాయణ టీడీపీ నుంచి ఉన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ పోస్టుల్లోనూ జనసేన నాగబాబుకు అవకాశమివ్వగా, బీజేపీ అదే సామాజికవర్గానికి చెందిన సోము వీర్రాజుకు ఇచ్చింది. ఇక కేబినెట్ లో ఉన్న నిమ్మల రామానాయుడు,నారాయణలు ఇద్దరూ చంద్రబాబుకు అత్యంత ఇష్టులు.నమ్మకమైన నేతలు. వారిని కాదని మరొక కాపు సామాజికవర్గం నేతకు మంత్రి పదవి ఇచ్చే అవకాశం లేదు. అందుకే కన్నా లక్ష్మీనారాయణ కు మంత్రి పదవి దక్కే అవకాశాలు దాదాపు మూసుకుపోయినట్లేనని ఏపీ పాలిటిక్స్ తెలిసిన వారు ఎవరైనా చెప్పక తప్పదు. సీనియర్ మోస్ట్ నేత అయిన కన్నా లక్ష్మీనారాయణ కాంగ్రెస్ లో ప్రభుత్వం ఏర్పడినప్పుడల్లా గుంటూరు జిల్లా కోటా కింద మంత్రి అయ్యే వారు. సీనియారిటీ మాత్రమే కాకుండా సామాజికవర్గం కూడా అదనపు బలం అయి కన్నా లక్ష్మీనారాయణకు ప్రతిసారీ మంత్రి పదవి దక్కేది. కానీ ఈసారి పార్టీలు మారినా, అధికారంలోకి వచ్చినా ఫలితం కనిపించడం లేదు. కన్నా లక్ష్మీనారాయణ రాష్ట్ర విభజనకు ముందు కూడా మంత్రివర్గంలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. కానీ రెండేళ్ల తర్వాత ఆయనను పదవి నుంచి తొలగించడంతో మనస్తాపం పొందిన కన్నా లక్ష్మీనారాయణ టీడీపీలో చేరారు. కన్నా లక్ష్మీనారాయణ జనసేనలో చేరతారని అనుకున్నా అనూహ్యంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. కోడెల కుటుంబాన్ని కాదని సత్తెనపల్లి టిక్కెట్ ఇచ్చారు. ఇక అధికారంలోకి రాగానే తనకు మంత్రి పదవి గ్యారంటీ అనుకున్నారు. జిల్లా కోటాలోనూ... కానీ టీడీపీ కోటాలో దక్కించుకున్న ఇద్దరిలో నిమ్మల రామానాయుడు కాపు సామాజికవర్గమైనా మూడుసార్లు గెలిచి పార్టీకోసం అత్యంత నమ్మకంగా పనిచేశారు. పొంగూరు నారాయణను చంద్రబాబును వేరు చేసిచూడలేం. కాపు సామాజికవర్గంలో ఎక్కువ మంది నేతలుండటం వల్ల కన్నా లక్ష్మీనారాయణకు మంత్రి పదవి దూరమయిందనే అనుకోవాలి. ఆయన కూడా ఇక మంత్రి పదవి పై ఆశలు వదులుకున్నట్లే కనిపిస్తుంది. అందుకే పెద్దగా పార్టీలోనూ యాక్టివ్ గా ఈ మధ్యకాలంలో కనిపించడం లేదు. దీంతోపాటు గుంటూరు జిల్లా నుంచి నాదెండ్ల మనోహర్, నారా లోకేశ్ కేబినెట్ లో ఉండటంతో జిల్లా కోటాలోనూ అసాధ్యమనే చెప్పాలి. అందుకే కన్నాకు పాపం.. సీనియారిటీ కంటే సిన్సియారిటీ శాపంగా మారిందనే చెప్పాలి.

నల్లమల్లలో అలా నడుచుకుంటూ...

కర్నూలు, మార్చి 25, పెన్ పవర్: నంద్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు ఈనెల 27 నుంచి 31 వరకు వైభవంగా జరగనున్నాయి ఈ నేపథ్యంలో దేవాదిదేవుడిని తనివితీరా దర్శించుకునేందుకు నల్లమల అడవి మార్గం గుండా కాలినడకన పాదయాత్రగా కన్నడ భక్తులు వేలాది తరలివస్తున్నారు. నల్లమల అంతా ఓంకారనాదంతో ప్రతిధ్వనిస్తోంది. ఉగాది పర్వదినం సమీపిస్తుండటంతో శ్రీ గిరి మల్లయ్యను ధ్యాన మల్లన్న తండ్రి అదుకో అంటూ ఆర్తితో పిలుస్తూ శ్రీగిరి కొండకు చేరుకుంటున్నారు. నల్లమల అరణ్యం గుండా కాలినడకన వస్తున్న వారికి దేవస్థానం పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించింది. ఆత్మకూరు సమీపంలోని వెంకటాపురం గ్రామం వద్ద మంచినీటి సౌకర్యం గతం కంటే బాగుందని అయితే అటవీ మార్గం మధ్యలో కొద్దిగా ఇబ్బంది ఉన్న ఏర్పాట్లు బాగున్నాయని కన్నడ భక్తులంటున్నారు. నల్లమల బాటలన్నీ మల్లన్న సన్నిధి వైపే కన్నడ భక్తుల భజనలతో మార్మోగుతున్న శ్రీశైలం మరోపక్క వైద్య సదుపాయాలు బాగున్నాయని అడవి మార్గంలో బీమకొలను మీదుగా కొండెక్కి కన్నడిగులు పాదయాత్రగా నడుచుకుంటూ వస్తున్న నేపధ్యంలో దేవస్థానం అధికారులు లక్షలు ఖర్చుపెట్టి కాలినడకన నల్లమల నుంచి వచ్చే కన్నడ భక్తులకు వైద్య సౌకర్యాలు కల్పించారు.పాదయాత్ర భక్తుల కోసం అడవిమార్గంలో రాళ్లు రప్పలు లేకుండా కాలినడకన వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి వెంట ట్రాక్టర్లతో నీరు చల్లుతున్నారు. భక్తులకు మార్గమధ్యలో దేవస్థానం సహకారంతో స్వచ్ఛంద సేవకర్తలతో అన్నదాన ఏర్పాటు చేశారు. కన్నడ భక్తులు శ్రీశైలం శ్రీ భ్రమరాంబికాదేవిని తమ ఇంటి ఆడపడుచుగా భావించి ఆడపడుచును తనివితీరా చూసేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా మండుటెండలో ఎంతో భక్తి శ్రద్ధలతో వెంకటాపురం నుంచి దట్టమైన అటవీప్రాంతంలో సుమారు 40 కిలోమీటర్లు నడుచుకుంటున్న వస్తున్నారు. పాదయాత్రగా వస్తున్న కన్నడ భక్తుల కోసం పలువురు దాతలు మజ్జిగ, పండ్లు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. భక్తుల సౌకర్యాలపై దేవస్థానం ఈవో శ్రీనివాస రావు ప్రత్యేక దృష్టి పెట్టడం సంతోషంగా ఉందని పలువురు కన్నడ భక్తులు తెలిపారు.

కోట్లు ఇచ్చి కూర్చోబెడతున్నారు: ఐపీఎల్ మ్యాచ్ ఆడని రూ.10 కోట్ల ప్లేయర్స్ వీరే!

హైదరాబాద్ పెన్ పవర్: ఐపీఎల్ సీజన్ 18 లో మ్యాచ్ లు రసవత్తరంగా జరుగుతున్నాయి. చెన్నై, ముంబై మ్యాచ్ మినహాయిస్తే మిగిలిన మ్యాచ్ ల్లో పరుగుల వరద పారింది. చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ టోర్నీలో బోణీ కొట్టాయి. నేడు (మార్చి 25) గుజరాత్ టైటాన్స్ తో పంజాబ్ కింగ్స్ తలపడనుంది. ఇరు జట్లకు ఇదే తొలి మ్యాచ్ కావడంతో నేడు మరో కొత్త జట్టు విజయం సాధించనుంది. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ లో కొన్ని నిర్ణయాలు ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. మెగా ఆక్షన్ లో రూ.10 కోట్లకు పైగా ఖర్చు చేసి కొనుకున్న ప్లేయర్లకు తుది జట్టులో చోటు దక్కపోవడం షాకింగ్ గా మారుతుంది. హార్దిక్ పాండ్య, రాహుల్, బుమ్రా వివిధ కారణాలతో టోర్నీ తొలి మ్యాచ్ కు దూరమయ్యారు. వీరు ఎందుకు తొలి మ్యాచ్ ఆడలేదో అందరికీ తెలిసిందే. అయితే కోట్లు పెట్టి కొనుకున్న ప్లేయర్స్ మాత్రం బెంచ్ కు పరిమితమవుతున్నారు. భువనేశ్వర్ కుమార్, నటరాజన్, పతిరానా ఈ లిస్ట్ లో ఉన్నారు.

ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్ తో జరుగుతున్న టోర్నీ తొలి మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫాస్ట్ బౌలర్ భువనేశ్వర్ కు చోటు దక్కలేదు. టాస్ తర్వాత ఆర్సీబీ ప్రకటించిన తుది జట్టులో భువికి స్థానం లేకపోవడంతో ఫ్యాన్స్ ఆశ్చర్యానికి గురయ్యారు. ఎన్నో అంచనాలు.. ఎన్నో ఆశలు పెట్టుకున్న ఈ స్వింగ్ కింగ్

లేకపోవడంతో ఒక్కసారిగా బెంగళూరు ఫ్యాన్స్ నిరాశకు లోనయ్యారు. ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్ లో భువీని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రూ.10.75 కోట్లకు దక్కించుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ యువ సంచలనం మతీష పతిరానాకి టోర్నీ ప్రారంభ మ్యాచ్ లో ప్లేయింగ్ 11 లో చోటు దక్కలేదు. మెగా ఆక్షన్ కు ముందు ఈ లంక ఫాస్ట్ బౌలర్ ను చెన్నై రూ.13 కోట్ల రూపాయలకు రిటైన్ చేసుకుంది. పతిరానా స్థానంలో ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ నాథన్ ఎల్లిస్ జట్టులోకి వచ్చాడు. పతిరాన తొలి మ్యాచ్ లో ఎందుకు ఆడలేదో ఎలాంటి సమాచారం లేదు. సోమవారం (మార్చి 24) లక్నో సూపర్ జయింట్స్ తో జరిగిన మ్యాచ్ లో ఫాస్ట్ బౌలర్ నటరాజన్ బెంచ్ కే పరితమయ్యాడు. మెగా ఆక్షన్ లో ఈ తమిళ నాడు బౌలర్ ను రూ.10.75 కోట్లకు దక్కించుకుంది. నటరాజన్ ఎందుకు ఆడలేదో ఢిల్లీ ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు.

కూల్చివేయనున్న ఆస్ట్రేలియా ఐకానిక్ క్రికెట్ గ్రౌండ్.. కారణం ఇదే!

హైదరాబాద్ పెన్ పవర్: ఆస్ట్రేలియా క్రికెట్ అభిమానులకు బ్యాడ్ న్యూస్. గబ్బాగా పిలువబడే బ్రిస్బేన్ క్రికెట్ గ్రౌండ్‌ను కూల్చివేయనున్నారు. 2032 ఒలింపిక్స్ తర్వాత గ్రౌండ్ ను కూల్చి వేసి కొత్త స్టేడియాన్ని నిర్మించనున్నారు. ఈ విషయాన్ని క్వీన్స్‌ల్యాండ్ క్రికెట్ CEO టెర్రీ స్వెన్సన్ ఒక ప్రకటనలో తెలిపారు. "గబ్బా చాలా సంవత్సరాలుగా క్రికెట్‌కు అద్భుతమైన వేదికగా ఉంది. అభిమానులు, ఆటగాళ్లకు లెక్కలేనన్ని జ్ఞాపకాలను అందించింది. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కొత్త స్టేడియాన్ని నిర్మించాలనుకుంటున్నాం". అని అయన అన్నారు.

ఏడు సంవత్సరాల ఈ బ్లూప్రింట్ విశిష్ట లక్షణం ఏమిటంటే.. 63,000 సీట్ల సామర్థ్యం గల కొత్త స్టేడియం నిర్మించనున్నారు. స్టేడియం కట్టడానికి దాదాపు AUD 3.8 బిలియన్లు ఖర్చు చేస్తున్నట్టు సమాచారం. ఈ స్టేడియం క్రీడలకు ఒలింపిక్ స్టేడియంగా పనిచేస్తుంది. కొత్త స్టేడియం కార్యాచరణలోకి వచ్చిన తర్వాత కూడా గబ్బాలో క్రికెట్ మ్యాచ్ లు జరుగుతాయి. అనగా 2032 ఒలింపిక్స్ వరకు గబ్బాలో క్రికెట్ మ్యాచ్ లు కొనసాగుతాయి. 2032 ఒలింపిక్స్ తర్వాత గబ్బాను కూల్చివేసి, విక్టోరియా పార్క్‌లో 60,000 సీట్ల స్టేడియం నిర్మిస్తారు. ఇప్పటివరకు క్రికెట్ మాత్రమే జరిగే ఈ గ్రౌండ్ లో 2032 ఒలింపిక్స్ తర్వాత ఇతర క్రీడలు కూడా జరుగుతాయి. క్వీన్స్‌ల్యాండ్ ప్రీమియర్ డేవిడ్ క్రిసాఫుల్లి ఈ క్రికెట్ గ్రౌండ్ ను %హాఖీ%, రగ్బీ, యాషెస్, %×జజ% టోర్నమెంట్‌ల వంటి ప్రధాన క్రికెట్ ఈవెంట్‌లకు ఈ స్టేడియాన్ని ఉపయోగించనున్నారు. 1931 లో గబ్బాలో తొలి టెస్ట్ మ్యాచ్ జరిగింది. అప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం మెన్స్ ఈ గ్రౌండ్ లో 67 టెస్ట్ మ్యాచ్ లతో పాటు మహిళలు రెండు టెస్టులాడారు. 2021 లో రహానే కెప్టెన్సీలో భారత్ టెస్ట్ సిరీస్ గెలుచుకుంది ఈ మైదానంలోనే కావడం విశేషం. ఎన్నో దశాబ్దాలపాటు ఈ స్టేడియంలో ఆస్ట్రేలియా ఆధిపత్యం చెలాయిస్తూ వస్తుంది. 1988 నుంచి 2021 మధ్య ఆతిథ్య జట్టు ఇక్కడ ఓడిపోలేదు.

కెప్టెన్సీ ఫ్లాప్.. చెత్త బ్యాటింగ్: లక్నోని చేజేతులా ఓడించిన రూ.27 కోట్ల వీరుడు

హైదరాబాద్ పెన్ పవర్: వైజాగ్ వేదికగా సోమవారం (మార్చి 24) జరిగిన ఐపీఎల్ మ్యాచ్ లో లక్నో సూపర్ జయింట్స్ పై ఢిల్లీ క్యాపిటల్స్ థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసింది. చివరి వరకు హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్ లో ఒక వికెట్ తేడాతో ఢిల్లీ సంచలన విజయాన్ని అందుకుంది. 210 పరుగుల లక్ష్య చేదనలో 7 పరుగులకే 3 వికెట్లు పడినా.. 65 పరుగులకే సగం జట్టు పెవిలియన్ కు చేరినా.. అశుతోష్ శర్మ(66, 31 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లు) వీరోచిత ఇన్నింగ్స్ తో లక్నోపై ఢిల్లీ ఓడిపోయే మ్యాచ్ లో గెలిచింది.గెలవాల్సిన మ్యాచ్ లక్నో చేజేతులా పోగొట్టుకోవడానికి కెప్టెన్ రిషబ్ పంత్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మొదట బ్యాటింగ్ లో 6 బంతుల్లో డకౌట్ అయిన పంత్.. ఆ తర్వాత వికెట్ కీపింగ్.. కెప్టెన్సీలో దారుణంగా నిరాశపరిచాడు. ఒక్క స్టార్ ఫాస్ట్ బౌలర్ లేకుండానే.. అనుభవం లేని బౌలర్లకు తుది జట్టులో స్థానం కల్పించాడు. ఈ విషయం పక్కనపెడితే చివరి ఓవర్ లో శార్దూల్ ఠాకూర్ లాంటి అనుభవం ఉన్న పేసర్ కు ఓవర్ ఇవ్వకుండా స్పిన్నర్ షాబాజ్ కు బంతి అందించాడు. దీంతో చివరి ఓవర్లో లక్నో ఓడిపోయింది.ఇక ఒక వికెట్ తీస్తే చాలు మ్యాచ్ గెలుస్తాం అనుకునే దశలో చివరి ఓవర్ లో ఈజీ స్టంపింగ్ మిస్ చేశాడు. మోహిత్ శర్మను స్టంపింగ్ చేసి ఉంటే లక్నో గెలిచేది. దీంతో పాటు అంతకముందు ఒక రనౌట్ ను పంత్ చేయడంలో విఫలమయ్యాడు. ఐపీఎల్ మెగా ఆక్షన్ లో పోటీ పడీ మరీ లక్నో సూపర్ జయింట్స్ రూ.27 కోట్ల రూపాయలకు పంత్ ను దక్కించుకుంటే.. తొలి మ్యాచ్ లోనే ఫ్యాన్స్ ను తీవ్రంగా నిరాశపరిచాడు. పంత్ కారణంగానే లక్నో ఓడిపోయిందని ఆ జట్టు అభిమానులు తమ విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 9 వికెట్లను 211 పరుగులు చేసి గెలిచింది. అశుతోష్ శర్మ(66, 31 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లు) అసాధారణ ఇన్నింగ్స్ తో పాటు విప్రజ్ నిగమ్ పవర్ హిట్టింగ్ తో 15 బంతుల్లోనే 39 పరుగులు చేసి లక్నోని వణికించాడు.

నాని సినిమాకు విజయ్..?

న్యాచురల్ స్టార్ నాని సినిమాకు విజయ్ పనిచేసే ఛాన్స్ వస్తుందా.. అదేంటి ఇద్దరు ఇప్పుడు స్టార్స్ కదా మళ్లీ కలిసి పనిచేసే అవకాశం ఉంటుందా అనుకోవచ్చు. ఇక్కడ ప్రస్తావించింది హీరో విజయ్ దేవరకొండ కాదు మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ బుల్గానిన్ గురించి. కాకినాడలో ఉంటూ సంగీతం మీద ఇంట్రెస్ట్ తో ఉన్న అతన్ని బేబీ సినిమాతో ఇండస్ట్రీకి తీసుకొచ్చారు ఎస్.కె.ఎన్, సాయి రాజేష్. బేబీ సినిమా సక్సెస్ లో విజయ్ బుల్గానిన్ మ్యూజిక్ ఎంత ఇంపాక్ట్ చూపించాడో తెలిసిందే. ఆ సినిమాలో ఓ రెండు ప్రేమ మేఘాలిలా సాంగ్ సూపర్ హిట్ అయ్యింది.బేబీ సినిమా తర్వాత నాని నిర్మించిన కోర్ట్ సినిమాకు మ్యూజిక్ అందించాడు విజయ్ బుల్గానిన్. ఈ సినిమాకు కూడా ఒక మంచి మెలోడీ పాట ఇచ్చి సినిమాను రిలీజ్ ముందే ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాడు. ఇక సినిమాలో ఎలాగు స్టఫ్ ఉంది కాబట్టి ప్రేక్షకులను అలరించింది. కోర్ట్ సినిమాకు విజయ్ బుల్గానిన్ మ్యూజిక్ కూడా మంచి ఇంపాక్ట్ కలిగించిందని చెప్పడంలో సందేహం లేదు.ఐతే టాలెంట్ ఎక్కడ ఉంటే అక్కడ నాని ఉంటాడు. అలాంటి వారికి ఛాన్స్ ఇస్తాడు. ఈ క్రమంలో విజయ్ బుల్గానిన్ కూడా నాని దృష్టిలో పడ్డాడు. నాని నిర్మించిన సినిమాలో ఛాన్స్ అందుకున్నాడు నెక్స్ట్ నాని హీరోగా చేస్తున్న సినిమాలో కూడా విజయ్ అవకాశం అందుకుంటాడేమో చూడాలి. నాని సినిమాకు విజయ్ మ్యూజిక్ అందిస్తే మాత్రం నిజంగానే ఆ రేంజ్ వేరేలా ఉంటుందని అనిపిస్తుంది.విజయ్ సినిమాలో మెలోడీస్ ఆడియన్స్ ని ఆకట్టుకుంటున్నాయి. ఇలానే కొనసాగితే కచ్చితంగా విజయ్ మరో సక్సెస్ ఫుల్ మ్యూజిక్ డరెక్టర్ గా మెప్పించే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. ఇప్పటికే విజయ్ ని రెండు మూడు సినిమాలకు బుక్ చేసుకున్నారని తెలుస్తుంది. నాని సినిమాలో ఛాన్స్ అందుకుంటే మాత్రం మ్యూజిక్ డైరెక్టర్ గా విజయ్ నెక్స్ట్ లెవెల్ కి వెళ్లినట్టే. ప్రస్తుతం నాని చేస్తున్న సినిమాలకు ఆల్రెడీ మ్యూజిక్ డైరెక్టర్ ఫిక్స్ అవగా రాబోయే సినిమాలకైనా విజయ్ కి ఛాన్స్ ఇస్తాడేమో చూడాలి.నాని హిట్ 3 రిలీజ్ కు రెడీ అవగా శ్రీకాంత్ ఓదెలతో చేస్తున్న ప్యారడైజ్ సినిమాకు అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. నాని ప్యారడైజ్ తర్వాతే ఏ సినిమా చేస్తాడన్నది చూడాలి.

అదితి బుధతోకి ఎరుపు రంగులో మెరిసిపోయింది

నిధి షా మెరిసే సమిష్టిలో ప్రకాశవంతంగా మెరిసింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com